టాప్ న్యూస్

## మీ దోపిడీని 70 ఎంఎంలో చూపిస్తాం



- కేసీఆర్‌కు ఓపిక లేకపోతే ఎల్పీ హోదా ఎందుకు?
- చర్చకు రాకుండా సీఎంను ఎందుకు దూషిస్తున్నారు
- పదేళ్లు నీటి వాటాల విషయం ఏ గాడిద పళ్లు తోమారు
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్

02

## త్వరలోనే బీసీ పార్టీ



- స్థానిక ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

03

## నా కొడుకు అమెరికా ప్రెసిడెంట్ కావాలి



- ఎలాన్ మస్క్‌తో కలిసి పనిచేసే అవకాశం
- అమెరికాలో కొత్త పార్టీ పెట్టే ఆలోచన
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే.ఏ. పాల్ సంచలన వ్యాఖ్యలు

02


ANN తెలుగు

Follow: @ANNTELUGU

13-07-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 220 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




కంది రామచంద్రారెడ్డి

వీకెండ్ అనాలసిస్

## రేవంత్ పైచేయి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మూడు పార్టీల బలాబలాలను నిర్ణయించే కీలక అంశంగా మారనున్నాయి, సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మక రాజకీయాలు ప్రతిపక్షాలకు గండి కొడుతున్నాయి. బీఆర్ఎస్ నుండి పది మంది ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకోవడం మొదట బీఆర్ఎస్‌ను బలహీనపరచగా, హైడ్రాతో సిటీ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. ఇది హైదరాబాద్ లో కాంగ్రెస్ బలాన్ని పెంచగా, బీఆర్ఎస్‌ను రక్షణాత్మక స్థితిలోకి నెట్టాయి. ఓ వైపు జూబ్లీహిల్స్ బైపోల్, మరోవైపు గోషామహల్ లో రాజాసింగ్ బిజెపికి రాంరాం రాజకీయాల నడుమ బీసీ రిజర్వేషన్లు, రేషన్ కార్డుల పంపిణీ అంశాలతో కాంగ్రెస్ ఉత్సాహంగా ముందువరుసలో ఉంది. కాంగ్రెస్ తెలంగాణ రాజకీయాల్లో పైచేయి సాధించగా, బీజేపీ రాష్ట్రంలో తన ప్రభావాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, బీసీ రిజర్వేషన్ల అంశంలో సవాళ్లను ఎదుర్కొంటోంది.

- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్

ఎడిటోరియల్ పేజీ 4లో



## బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

తన్నుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

వివరాలు 2లో



## ప్రతి ఒక్కరికీ గాంధీ మార్గమే శరణ్యం

- గాంధీ ఆశయాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయి
- గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల్లో పీసీసీ చీఫ్

వివరాలు 2లో




## బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత మాదే

- పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ లక్ష్యం
- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా ఉండాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

వివరాలు 3లో




# భారత్‌లోకి టెస్లా- వై

## జూలై 15న ముంబైలో తొలి షోరూం..

### తర్వాత ఢిల్లీ, బెంగుళూరులో ఏర్పాటు చేసే ఛాన్స్

### భారత్‌లో రూ.50 లక్షల్లో కారు.. వాస్తవ ధర రూ.27.7 లక్షలే

*భారత్ ఆటోమొబైల్ మార్కెట్‌ను ఎప్పటి నుంచి ఊరిస్తున్న ఎగ్జైటింగ్ విషయం ఏదైనా ఉందీ అంటే అది టెస్లానే. చాలా మంది ఈ కారు కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ఇక ఆ ఎదురు చూపులకు ఫుల్‌స్టాప్ పడే టైం వచ్చింది. జులై 15న తొలి షోరూం ప్రారంభంకానుంది. ఎలాన్ మస్క్‌కు చెందిన ఈ ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ భారత్‌లో జులై 15న ఓ షోరూం ప్రారంభించబోతోంది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ నుంచి అమ్మకాలు షురూ చేయనుంది. ఇప్పటి వరకు అత్యధికంగా అమ్ముడుపోయిన బెస్ట్ సెల్లింగ్ టెస్లా మోడల్ -వై తోనే ఇండియాలో పరుగులు పెట్టాలని చూస్తోంది.* - మహా ,నెట్ వర్క్

వివరాలు 2లో

# రేవంత్ నల్లగొండ మార్క్



ఇక్కడ ప్రారంభిస్తే సూపర్ హిట్టే


- సన్నబియ్యం పథకానికి దేశవ్యాప్త క్రేజ్
- ఇపుడు రేషన్ కార్డుల పండుగ
- రేపు తుంగతుర్తిలో పంపిణీకి శ్రీకారం..
- తెలంగాణ వచ్చాక ఇదే భారీ పంపిణీ
- 2.4 లక్షల కొత్త కార్డులు..
- 11.3 లక్షల మందికి ప్రయోజనం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నల్లగొండ జిల్లాలో కొత్త పథకం ప్రారంభిస్తే అది సూపర్ హిట్టే. ఈ సెంటిమెంట్ క్రమంగా బలపడుతోంది. అందుకే ఇపుడు సీఎం ఏ పథకాన్ని ప్రారంభించాలన్నా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం ఎంపిక చేసుకుంటున్నారు. సన్నబియ్యం పథకాన్ని మూడుమాసాల క్రితం రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత గడ్డ హుజూర్ నగర్ లో ప్రారంభించగా, ఇపుడు అదే జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. - మహా, హైదరాబాద్

వివరాలు 3లో

# న్యాయవాద వృత్తిలో అనేక సవాళ్లు

- కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం
- న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది
- విదేశీ డిగ్రీలతో మన టాలెంట్ పెరుగుతుంది అనుకోవద్దు
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్
- ఘనంగా నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవం




**హైదరాబాద్, మహా:** భారత న్యాయ వ్యవస్థ ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొంటోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లాలో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు స్కాలర్ షిప్‌లపై చదువుల కోసం విదేశాలకు వెళ్లాలని సీజేఐ సూచించారు.

మిగతా 2లో

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసిన సీఎం



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, 22 వ స్నాతకోత్సవంలో పాల్గొనడానికి జస్టిస్ గవాయ్ హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి మర్యాద పూర్వకంగా జస్టిస్ గవాయ్ తో భేటీ అయ్యారు.

# 100 ఏళ్ల ఆకాంక్ష నెరవేర్చాం



వివరాలు 2లో

## రాహుల్ గాంధీ మాట శిలాశాసనం

- బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో బీజేపీ చేర్చాలి
- మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లో చేస్తుండే
- ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఉద్దండులను నియమిస్తా
- 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా: సీఎం రేవంత్
- రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు విశేష స్పందన
- ముఖ్యమంత్రికి వెల్లువెత్తుతున్న బీసీ సంఘాల కృతజ్ఞతలు

## తులం బంగారం, స్కూటీలు ఏమాయే?

- మహిళలకు నెలకు ఇస్తాన్న రూ.2,500 ఏవీ?
- సోనియా గాంధీకి పోస్టు కార్డు రాసిన ఎమ్మెల్సీ కవిత
- సీఎం బస్తీ మే సవాల్ అంటాడు.. మరునాడే పరార్ అంటూ సెటైర్లు

వివరాలు 3లో

## దేశ్ కీ నేత కేసీఆర్ ప్రకటనలకు రూ.266 కోట్లు

ఇతర రాష్ట్రాల పత్రికల ప్రసన్నానికి భారీ ఖర్చు

- టీఆర్ఎస్.. బీఆర్ఎస్ గా మారినప్పుడు రూ. 244.17 కోట్ల ప్రకటనలు
- పాలమూరు-రంగారెడ్డి ప్రారంభోత్సవానికే రూ.22.13 కోట్ల ప్రచారం
- ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, కన్నడ, తమిళం, రాజస్థానీ పత్రికలకు ప్రకటనలు

వివరాలు 3లో



# భారత్‌లోకి టెస్లా- వై

## జూలై 15న ముంబైలో తొలి షోరూం..

### తర్వాత ఢిల్లీ, బెంగుళూరులో ఏర్పాటు చేసే ఛాన్స్

### భారత్‌లో రూ.50 లక్షల్లో కారు.. వాస్తవ ధర రూ.27.7 లక్షలే

**మహా నెట్ వర్క్-**




భారత్ ఆటోమొబైల్ మార్కెట్‌ను ఎప్పటి నుంచి ఊరిస్తున్న ఎగ్జైటింగ్ విషయం ఏదైనా ఉందీ అంటే అది టెస్లానే. చాలా మంది ఈ కారు కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ఇక ఆ ఎదురు చూపులకు పుల్‌స్టాప్ పడే టైం వచ్చింది. జులై 15న తొలి షోరూం ప్రారంభంకానుంది. ఎలాన్ మస్క్‌కు చెందిన ఈ ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ భారత్‌లో జులై 15న ఓ షోరూం ప్రారంభించబోతోంది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ నుంచి అమ్మకాలు షురూ చేయనుంది. ఇప్పటి వరకు అత్యధికంగా అమ్ముడుపోయిన బెస్ట్ సెల్లింగ్ టెస్లా మోడల్ వై తోనే ఇండియాలో పరుగులు పెట్టాలని చూస్తోంది.

**ముంబై చేరుకున్న టెస్లా మోడల్ కార్లు**

జులై 15న ప్రారంభించబోయే షోరూంలో అమ్మకాలు సాగించేందుకు ఐదు యూనిట్లను ముంబై వచ్చినట్టు నివేదికలు చెబుతున్నాయి. చైనాలోని షాంఘైలోని టెస్లా ఫ్యాక్టరీ నుంచి ఐదు యూనిట్లు దిగుమతి చేసినట్టు బ్లూమ్‌బెర్గ్ రిపోర్టు చేసింది. ఈ కార్ల వాస్తవ ధర 27.7 లక్షలు ఉంటుందని అయితే 21 లక్షలకుపైగా ఇంపోర్ట్ ట్యాక్స్ పడుతుందని అంటున్నారు. అందుకే ధర పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషిస్తున్నారు. ఏవిధంగా లెక్కలు వేసుకున్నా 50 లక్షల కంటె తక్కువకు ఈ కారు రోడ్డుపైకి రాదని అంచనాలు ఉన్నాయి.

**టెస్లా మోడల్ వై స్పెషల్ ఏంటీ?**

టెస్లా మోడల్ వై 3 ప్లాట్‌ఫామ్ ఆధారంగా రూపొందించారు. ప్రస్తుతానికి భారత్‌లో ఆర్ డబ్ల్యుడి, ఆల్ వీల్ డ్రైవ్ (ఎడబ్ల్యుడి) వేరియంట్‌లలో లభించవచ్చని చెబుతున్నారు.

ఆర్ డబ్ల్యుడి వెర్షన్ : సిఎల్ టిసి 593 కిలోమీటటర్ల రేంజ్‌లో ఉంటుందని చెబుతున్నారు. 0100 కిమీ/గం వేగాన్ని 5.9 సెకన్లలో అందుకుంటుందట.

లాంగ్ రేంజ్ ఎడబ్ల్యుడి వెర్షన్: దీని సిఎల్ టిసి పరిధి 750 కి.మీ అని కంపెనీ చెబుతోంది. 0100 కిమీ/గం వేగాన్ని 4.3 సెకన్లలో అందుకుంటుందని చెబుతున్నారు.

**డిజైన్ విషయంలో టెస్లా మోడల్ వై ప్రత్యేకతలేంటీ?**

లోపల ఎక్కువ స్పేస్ ఉండేలా డిజైన్ చేశారు. 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ కలిగి ఉంది. బ్యాక్ సీట్‌లో ఉండే ప్రయాణికుల కోసం కూడా 8 ఇంచ్‌ల టచ్‌స్క్రీన్ ఉంటుంది. పూర్తిగా మడిచి పెట్టగల రెండు సీట్లు ఉంటాయి.

**ముందు ముంబై.. తర్వాత ఢిల్లీ, బెంగుళూరు**

ప్రస్తుతానికి మొదటి షోరూంను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించిన టెస్లా తర్వాత ఢిల్లీలో మరో షోరూం తెరవబోతోంది. తర్వాత బెంగళూరులో షోరూం స్టార్ట్ చేస్తారు. ప్రస్తుతానికి చైనా నుంచి కార్లు దిగుమతి చేసుకొని విక్రయించే సంస్థ సేల్స్ పెరిగితే ఇక్కడే అసెంబుల్ యూనిట్ లేదా తయారీ యూనిట్ ప్రారంభించే అవకాశం ఉంది.

# న్యాయవాద వృత్తిలో అనేక సవాళ్లు



**(మొదటిపేజీ తరువాయి)**

కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఒత్తిడి తీసుకురావద్దన్నారు. విదేశీ డిగ్రీలతో మన టాలెంట్ పెరుగుతుంది అనుకోవద్దని చెప్పారు. మనమేంటో మన పనే చెబుతుందన్న సీజేఐ.. మన దేశంలో నాణ్యమైన న్యాయవిద్య ఉందని వ్యాఖ్యానించారు.

**అప్పుడే సరైన ఫలితాలు..**

'మన దేశంలోని న్యాయవ్యవస్థ ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ట్రయల్స్‌లో జాప్యం కొన్నిసార్లు దశాబ్దాల పాటు ఉంటుంది. అండర్ ట్రయల్ ఖైదీగా ఏళ్ల తరబడి జైలు జీవితం గడిపిన తర్వాత కూడా నిర్దోషిగా తేలిన సందర్భాలు చూశాం. మనలోని అత్యుత్తమ ప్రతిభ మనం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుంది" అని సీజేఐ జస్టిస్ గవాయ్ ప్రసంగించారు. అన్నారు. న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాలని సీజేఐ సూచించారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించేవారి సంఖ్య పెరుగుతోందని చెప్పారు. వృత్తితో పాటు చేసే పనిని ప్రేమించాలని, అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతామన్నారు. ఉత్తీర్ణులైన గ్రాడ్యుయేట్లు తమ శక్తి కోసం కాకుండా.. చిత్తశుద్ధి కోసం మార్గదర్శకులను ఎంచుకోవాలని ఆయన సూచించారు. స్నాతకోత్సవంలో తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అధ్యక్షత వహించగా.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ పాల్గొన్నారు.






# బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

## తన్నుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

**సికింద్రాబాద్, మహా:** సికింద్రాబాద్‌లో బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సికింద్రాబాద్ లోని పలు ఆలయాలకు సంబంధించి చెక్కులు పంపిణీ చేసేందుకు సికింద్రాబాద్ లో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావులతో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఇతర కార్పొరేటర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. రెండు పార్టీల నాయకులు పోటాపోటీగా నినాదాలు చేశారు. చెక్కులు పంపిణీ చేస్తుండగా కరెంట్ కట్ చేయడంతో గందరగోళం నెలకొంది. కాగా ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగటంతో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పద్మారావు, కాంగ్రెస్ ఇంఛార్జ్ సంతోష్ అనుచరులు ఒకరినొకరు పరస్పరం తోచుకున్నారు. ప్రోటోకాల్ పేరుతో ఎమ్మెల్యే పద్మారావు వివాదం సృష్టిస్తున్నారంటూ శ్రీలత శోభన్ రెడ్డి ఆరోపించారు. సికింద్రాబాద్ కట్టమైసమ్మకు సంబంధించిన బోనాల వేడుకకు సంబంధించి చెక్కుల పంపిణీ వివాదాస్పదంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని కార్యకర్తలను చెదరగొట్టారు. అనంతరం చెక్కులు అందజేసిన నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# ప్రతి ఒక్కరికీ గాంధీ మార్గమే శరణ్యం

- గాంధీ ఆశయాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయి
- గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల్లో పీసీసీ చీఫ్

**హైదరాబాద్, మహా:** గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా గాంధీ భవన్ లో మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు స్వదేశీ మేళలో భాగంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాలకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ఈ సదస్సు స్వదేశీ మేళలో భాగంగా గాంధీ విగ్రహాల ప్రదర్శన, చరఖా అవార్డుల ప్రధానోత్సవం, చరఖాల ప్రదర్శనలు నిర్వహించనున్నారని తెలిపారు. కొన్ని శక్తులు గాంధీ, నెహ్రూలను ప్రజల మనసుల నుంచి తుడిచి పెట్టాలనే ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశ చరిత్రను మార్చే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. మహాత్మా గాంధీ ఆశయాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయని, వాటిని చెరిపేయడం ఎవరికీ సాధ్యం కాదని, ప్రతి ఒక్కరికీ గాంధీ మార్గమే శరణ్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# మీ దోపిడీని 70ఎంఎంలో చూపిస్తాం

- కేసీఆర్‌కు ఓపిక లేకపోతే ఎల్పీ హోదా ఎందుకు?
- చర్చకు రాకుండా సీఎంను ఎందుకు దూషిస్తున్నారు
- పదేళ్లు నీటి వాటాల విషయం ఏ గాడిద పళ్లు తోమారు
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్



**హైదరాబాద్, మహా:** నీటి వాటాల విషయంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఏ గాడిద పళ్లు తోమారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. శనివారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కోరుతున్నట్లు అసెంబ్లీలో కెమెరాలన్నీ మీ వైపే ఉంచుతామని అయితే అబద్ధాలు చెప్పొద్దని షరతు విధిస్తున్నానన్నారు. ప్రజలు తమ దోపిడిని మర్చిపోవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ మళ్లీ తెరమీదకు తెలంగాణ సెంటిమెంట్ ను తీసుకువస్తోందని విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఏపీలోని టీడీపీ ప్రభుత్వానికి మధ్య బనకచర్ల విషయంలో ఏదో లింక్ పెట్టి డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎందుకు దివాళా తీసిందో శాఖల వారీగా చర్చకు సిద్ధం అన్నారు. మీ 10 ఏళ్ల పాలనకు, మా 18 నెలల పాలకు తేడాను న్యాయనిర్ణేతలేనన్నారు. అసెంబ్లీ వాయిదా మేమేస్తామో మీరే వేయిస్తారో ప్రజలు చూస్తారన్నారు.

**కేసీఆర్‌కు ఓపిక లేకపోతే..**

అసెంబ్లీకి చర్చకు రావాలని పిలుస్తుంటే చర్చకు రాకుండా సీఎం రేవంత్ రెడ్డిని దూషిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో అనేక మంది తెలివైన ఉన్న వాళ్లు ఉన్నా వారికి అవకాశం ఇవ్వకుండా కేసీఆర్, హరీశ్ రావు మాత్రమే ఇరిగేషన్ శాఖకు మంత్రులుగా పని చేశారన్నారు. కృష్ణా నీటి వాటాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందెవరు అని నిలదీశారు. ముఖ్యమంత్రి హోదాను అనుభవించిన కేసీఆర్ ప్రజల తీర్పును అంగీకరించి ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి రావాలి కదా అని నిలదీశారు. కేసీఆర్ కు ఓపిక లేకపోతే ఎల్పీ హోదాను మిగతా వారికి ఇవ్వొచ్చుకదా అని ప్రశ్నించారు. తన కొడుకుకో అల్లుడికో ఆ అవకాశం ఇచ్చి వారికి ఇంత ప్రవర్తన కూడా నేర్పాలన్నారు. మంత్రులు, సీఎంను, దళిత స్పీకర్ ను అవహేళన చేసి అసెంబ్లీలో రచ్చ రచ్చ చేసి అసెంబ్లీ బయటకు వచ్చి గగ్గోలు చేస్తున్నారన్నారని, మీ పదేళ్ల దోపిడీని 70 ఎంఎంలో చూపిస్తామని అసెంబ్లీకి రావాలని సూచించారు.

# దేశ్ కీ నేత కేసీఆర్ ప్రకటనలకు రూ.266 కోట్లు

## ఇతర రాష్ట్రాల పత్రికల ప్రసన్నానికి భారీ ఖర్చు

### టీఆర్ఎస్.. బీఆర్ఎస్ గా మారినప్పుడు రూ. 244.17 కోట్ల ప్రకటనలు

### పాలమూరు– రంగారెడ్డి ప్రారంభోత్సవానికే రూ.22.13 కోట్ల ప్రచారం

### ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, కన్నడ, తమిళం, రాజస్థానీ పత్రికలకు ప్రకటనలు

**హైదరాబాద్, మహా:** ఎన్నికల ఏడాది 2023 సంవత్సరంలో కేసీఆర్ ప్రకటనలకు ఖర్చు చేసింది రూ. 266 కోట్లు. ఇది తెలుగు, ఉర్దూ పత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్ మెంట్ల లెక్క కాదు. దేశ్ కీ నేతగా ఎదగాలనుకున్న కేసీఆర్ అప్పట్లో పంజాబ్ రైతులకు కూడా తెలంగాణ నుంచి వెళ్లి పరిహారం అందించడంతో పాటు మహారాష్ట్రలోనూ పార్టీ శాఖలు ఏర్పాటు చేసి అక్కడా సభలు నిర్వహించారు. అక్కడి పత్రికలను ప్రసన్నం చేసుకునేందుకు ఏకంగా 266 కోట్లు ఖర్చు చేశారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్ గా మారినపుడు రూ. 244.17 కోట్ల ప్రజాధనాన్ని ప్రకటనల పేరిట పత్రికలకు లబ్ధి చేకూర్చారు. నిర్మాణం పూర్తికాని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవం అంటూ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెప్టెంబరు 16, 17 తేదీల్లో రూ. 22.13 కోట్ల ప్రజాధనాన్ని పది భాషల్లోని పత్రికల్లో ప్రకటనలకు దుర్వినియోగం చేసింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవ ప్రకటనను 13 తెలుగు దినపత్రికలతో పాటు , 7 ఇంగ్లీషు, 3 హిందీ, 6 ఉర్దూ, 2 మరాఠీ పత్రికలు, 296 ఇతర చిన్నా చితకా పత్రికలు 322 మ్యాగజైన్లకు ప్రకటనల కోసం రూ.22,13,55,038 అందించారు. తెలుగు పత్రికలకు రూ.6.57 కోట్లు, ఆంగ్ల పత్రికలకు రూ.7.16కోట్లు, హిందీ పత్రికలకు రూ.3.3కోట్లు, ఉర్దూ పత్రికలకు రూ.98లక్షలు, మరాఠీ పత్రికలకు 1.23 కోట్లను పప్పు బెల్లాల్లా పంచారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ గా మారినపుడు తెలంగాణలో ప్రగతి పథకాల పేరిట ప్రకటనలను పత్రికలకు కేసీఆర్ విడుదల చేశారు. పంజాబ్ రైతుల కుటుంబాలకు కేసీఆర్ ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు



పత్రికలకు రూ. 244 కోట్ల రూపాయలను ప్రకటనల పేరిట తెలంగాణ ప్రజాధనాన్ని పంచారు.

**జాతీయ గుర్తింపుకోసం రూ. 244.17 కోట్లు**

2022లో టీఆర్ఎస్ బీఆర్ఎస్ గా మారింది. జాతీయ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్టు కేసీఆర్ ప్రకటించడంతో పాటు తనకు జాతీయ స్థాయి గుర్తింపు రావాలని భావించి ఇక్కడ అమలవుతున్న పథకాలతో కూడిన యాడ్లను అద్భుతంగా డిజైన్లు చేయించి తెలుగే కాక, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, మలయాళం, తమిళం, మరాఠి, ఒరియా, గుజరాతి, బెంగాలి, పంజాబీ ఇలా ఒక్కటేమిటి దేశంలోని చిన్నా చితకా పత్రికల్లో ఇబ్బడిముబ్బడిగా ప్రకటనలు ఇచ్చుకున్నారు. దీనిపై ఫోరం ఫర్ గుడ్ గవర్నన్స్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఫిర్యాదు చేసింది. ఆ సమయంలోనూ తెలుగుపత్రికలు, తెలంగాణ పత్రికల కంటే ఇతర రాష్ట్రాల పత్రికలకు తెలంగాణ ప్రజల సొమ్ము ఇబ్బడిముబ్బడిగా పంచారు.

# 100 ఏళ్ల ఆకాంక్ష నెరవేర్చాం

## రాహుల్ గాంధీ మాట శిలాశాసనం

- బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో బీజేపీ చేర్చాలి
- మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లో చేస్తుండే
- ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఉద్దండులను నియమిస్తా
- 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా: సీఎం రేవంత్
- రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు విశేష స్పందన
- ముఖ్యమంత్రికి వెల్లువెత్తుతున్న బీసీ సంఘాల కృతజ్ఞతలు



**హైదరాబాద్, మహా:** బీసీలు చాలాకాలంగా ఎదురు చూస్తున్న రిజర్వేషన్ల కలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వందేళ్ల బీసీల ఆకాంక్షను రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఇతర నాయకులు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమం అన్నారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని రేవంత్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చిందన్నారు. కులగణన చేస్తామని రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రలో స్పష్టం చేశారన్న రేవంత్ రెడ్డి.. రాహుల్ గాంధీ మాట మాకు శిలాశాసనం అని చెప్పారు. నాయకుడు మాట ఇస్తే దాన్ని నేరవేర్చాల్సిన బాధ్యత నాది, మా పీసీసీ అధ్యక్షుడిది అని వెల్లడించారు. కులగణనపై ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామన్నారు. ఏడాదిలో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామన్నారు.

**ఏం చేయాలన్నా నేను సిద్ధం..**

ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నాం. అసెంబ్లీతో పాటు అన్ని వర్గాలతో కులగణనపై చర్చించాం.. అందరి అభిప్రాయాలను తీసుకున్నాం. రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే తెలంగాణ మోడల్ లో కులగణన చేయాలని దేశమంతా చెబుతున్నారు. కులగణనకు మేం వ్యతిరేకమని బీజేపీ గతంలో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చాలని జంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాకు 16 పార్టీలు మద్దతిచ్చాయి. మన ఒత్తిడికి లొంగే కేంద్రం 2026లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించింది. తెలంగాణ నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసింది. బీసీ రిజర్వేషన్లపై మాకు చిత్తశుద్ధి లేదని కొందరు విమర్శిస్తున్నారు. చిత్తశుద్ధి లేనిది బీజేపీకే. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ చేర్చి చట్టబద్దత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్ క్రిష్ణయ్య దీన్ని సాధించాలి. మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లో నేను రిజర్వేషన్లను సాధించుకు వచ్చేవాడిని. ప్రధాని మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ మంత్రులు ప్రశ్నించాలి. బీజేపీ నాయకులు వాళ్ల నిబద్ధతను చూపించాలి. రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా నేను సిద్ధం.. ఏం చేయాలో చెప్పండి.. అర్ధరాత్రి కూడా నా మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేస్తా.

**ఆ హక్కు ప్రతిపక్షాలకు లేదు..**

రిజర్వేషన్ల విషయంలో నన్ను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు. నా నిబద్ధతను ప్రశ్నించలేరు. నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశాం. 50శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని గత కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసింది. ఈ చట్టం చేసినప్పుడు మంత్రులుగా గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. కేసీఆర్ ఇప్పుడు వాళ్లను మాపైకి ఉసిగొల్పుతున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ మేమిప్పుడు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది నేను. నాకు తోడుగా ఉండండి.. రక్షణ కవచంలా ఉండి రిజర్వేషన్లను కాపాడుకోవాలి. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను వాదనల కోసం నియమిస్తా. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్ళని, కాగితం పెట్టించిన వాళ్లను సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించండి. 42శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం. అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయం. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా కావాలి" అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు.

# నా కొడుకు అమెరికా ప్రెసిడెంట్ కావాలి

## ఎలాన్ మస్క్‌తో కలిసి పనిచేసే అవకాశం .. అమెరికాలో కొత్త పార్టీ పెట్టే ఆలోచన

## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే.ఏ. పాల్ సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ, మహా:** తన కుమారుడు అమెరికా ప్రెసిడెంట్ కావాలనేది తన కోరిక అని.. అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా చేస్తున్నానంటూ కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అమెరికాలో కొత్త పార్టీ పెట్టే ఆలోచన ఉందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. అమెరికాలో ఉన్న వారందరితో కలిసి గతంలోనే ఈ ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో కలిసి పనిచేసే అవకాశం ఉందని తెలిపారు. మస్క్ వద్ద డబ్బు ఉంది.. తనకు ఫాలోయింగ్ ఉందని చెప్పుకొచ్చారు. అయితే ట్రంప్‌తో మస్క్ ఒప్పందం కుదుర్చుకుంటే.. అతడు మళ్లీ వెనక్కి వెళ్లే అవకాశం ఉందని చెప్పారు. తన కొడుకు అమెరికాలో పుట్టి పెరిగాడని.. అతన్ని అమెరికా అధ్యక్షుడిని చేయాలనే కోరిక తనకు ఉందని కేఏ పాల్ తన మనసులో మాట బయట పెట్టారు. అలానే యెమెన్‌లో ఉరిశిక్ష ఎదుర్కోబోతున్న నర్సు నిమిష ప్రియ అంశంపై కేఏ పాల్ స్పందిస్తూ ఆమెను రక్షించాలని కోరారు. కేరళ నర్స్ ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని యెమెన్



ప్రధానికి లేఖ రాశానని తెలిపారు. జూలై 16న ఆమెకు మరణ శిక్ష నుంచి విముక్తి కలిగించాలని ఈ లేఖలో తాను కోరానని చెప్పుకొచ్చారు. ప్రియ ఎన్నో కష్టాలు పడిందని ఆయన అన్నారు. ప్రియ పార్టనర్ ఆమెకు నరకం చూపించాడని, తప్పించుకోలేక అతన్ని హత్య చేసిందని పాల్ తెలిపారు.

ANN తెలుగు
మహా పత్రిక
ఆదివారం, హైదరాబాద్ | 13-07-2025 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM


### బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన
# ఘనత మాదే

- పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ లక్ష్యం
- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా ఉండాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




**నల్గొండ, మహా:** బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత తమదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా ఉండాలని కోరారు. నల్లగొండ జిల్లా దండంపల్లి లో రూ. 8 కోట్ల వ్యయంతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రవాణా శాఖ నుంచి ఏ అవసరమున్న నల్గొండ జిల్లాకు అధిక నిధులు ఇవ్వాలని మంత్రి పొన్నంను చేశారు. ఉచిత బస్సు వల్ల ప్రతి ఒక్కరు హైదరాబాద్ వెళ్తుండటంతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని చెప్పారు. రూ.6 వేల కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడరని చెప్పారు. బీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు.



# త్వరలోనే బీసీ పార్టీ

- స్థానిక ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

**సంగారెడ్డి, మహా:** పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. అగ్రవర్ణ పార్టీలు తమ బీసీలకు ఎప్పటికైనా కిరాయి ఇండ్లేనని, అతి త్వరలోనే మా బీసీ పార్టీ రాబోతున్నదని కామెంట్స్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓ గుర్తు ఉన్నట్లే త్వరలోనే బీసీలకు కూడా ఓ గుర్తు రాబోతున్నదని అప్పుడు మా బీసీ ఓట్లు బీసీలకేనని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ చేయబోతున్నదని బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి గెలిపించుకోవాలన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో పర్యటించిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన బీసీ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలోని బీసీలందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బిడ్డల చేయి పట్టుకుని తెలంగాణలో బీసీలం అధికారంలోకి రాబోతున్నామని 2028లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండబోతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అనే బెల్లాన్ని మోచేతికి పెట్టి నాకించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బీసీల రిజర్వేషన్లకు జాగృతి అధ్యక్షురాలు కవితకు ఏం సంబంధం అని తీన్మార్ మల్లన్న ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇస్తామంటే ఎమ్మెల్సీ కవిత రంగులు పూసుకుని సంబరాలు చేసుకుంటోందని ఆమె తీరు దున్నపోతు ఈనితే దుడ్డెను కట్టేసినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. బీసీలకు రిజర్వేషన్లు వస్తే కవితకు ఏం సంబంధం మీకు బీసీలతో కంచం పొత్తు ఉందా అని ప్రశ్నించారు.



### సెల్ఫీ పేరు చెప్పి
# భర్తను నదిలోకి తోసేసిన భార్య

**కాపాడిన స్థానికులు**

**బెంగళూరు, మహా:** కర్ణాటక రాయచూర్‌లో దారుణ ఘటన జరిగింది. నదిపైన వంతెన వద్ద "సెల్ఫీ తీసుకుందాం" అని చెప్పిన భార్య, అనూహ్యంగా భర్తను నదిలోకి తోసేసింది. కొట్టుకుపోతూ ఓ రాయిపై నిలబడిన భర్తను గమనించిన స్థానికులు, తాడుతో సహాయం చేసి ప్రాణాలు కాపాడారు. "నేం దూకలేదు.. నన్ను భార్య తోసేసింది" అని బాధితుడు తెలిపారు.

# రేవంత్ నల్లగొండ మార్క్



### ఇక్కడ ప్రారంభిస్తే సూపర్ హిట్టే

- సన్నబియ్యం పథకానికి దేశవ్యాప్త క్రేజ్
- ఇపుడు రేషన్ కార్డుల పండుగ
- రేపు తుంగతుర్తిలో పంపిణీకి శ్రీకారం..
- తెలంగాణ వచ్చాక ఇదే భారీ పంపిణీ
- 2.4 లక్షల కొత్త కార్డులు..
- 11.3 లక్షల మందికి ప్రయోజనం

**హైదరాబాద్, మహా**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నల్లగొండ జిల్లాలో కొత్త పథకం ప్రారంభిస్తే అది సూపర్ హిట్టే. ఈ సెంటిమెంట్ క్రమంగా బలపడుతోంది. అందుకే ఇపుడు సీఎం ఏ పథకాన్ని ప్రారంభించాలన్నా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం ఎంపిక చేసుకుంటున్నారు. సన్నబియ్యం పథకాన్ని మూడుమాసాల క్రితం రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత గడ్డ హుజూర్ నగర్ లో ప్రారంభించగా, ఇపుడు అదే జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సోమవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం మొదలవుతుంది. చాలా కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం చూస్తున్న వారికి ఇది నిజంగానే శుభవార్త. తెలంగాణలో కొత్తగా రెండున్నర లక్షల కొత్త కార్డులు పంపిణీ చేయనుంది ప్రభుత్వం. అంటే పదకొండున్నర లక్షల మందికి లబ్ధిచేకూరనుంది. ఈ కొత్త రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో ప్రజలకు అందజేయనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, మంత్రుల సమక్షంలో పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరుగుతున్న అతి పెద్ద కార్డుల పంపిణీ కార్యక్రమం. రాష్ట్రం వచ్చాక ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది లేదు. కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మీసేవా కేంద్రాలు, ప్రజా పాలన కార్యక్రమం, గ్రామసభలు, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వాటిని జిల్లా స్థాయిలో సమీక్షించి, అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసింది. అనంతరం గ్రామసభల ద్వారా అర్హుల గురించి తెలియజేసింది. తర్వాత కూడా అభ్యంతరాలు స్వీకరించి తర్వాత ఫైనల్ జాబితా కన్ఫామ్ చేసింది. నల్లగొండ నుండి ముఖ్యమంత్రి ఏ పథకం ప్రారంభించినా అది రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంతో పాటు పథకం పక్కాగా అమలవుతుందన్న సెంటిమెంట్ ఇపుడు బలపడుతోంది.

## ఏటీఎంలాగా కొత్త కార్డు

ఇప్పటి వరకు ఇచ్చే సంప్రదాయ కార్డులకు బదులు ఈసారి నుంచి కొత్తగా స్మార్ట్ కార్డులు ఇవ్వబోతున్నారు. ఇందులో ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. వీటిపై క్యూఆర్ కోడ్ ఉంటుంది. దాన్ని స్కాన్ చేస్తే ఆ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల పేర్లు, రేషన్ డీలర్ వివరాలు అన్నీ చూపిస్తాయి. ఇప్పుడు వచ్చే కార్డు ఏటీఎం కార్డు పరిమాణంలో ఉంటుంది.

## సన్నబియ్యం సక్సెస్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలకోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ పీడీఎస్ ద్వారా ఆహార భద్రత కార్డులు కలిగిన వారికి ప్రతీనెలా దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేయగా, ఆ బియ్యంలో 85శాతానికిపైగా దుర్వినియోగం అవుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఏప్రిల్ 1నుండి విజయవంతంగా అమలుచేస్తోంది. ఈ పథకానికి సూపర్ హిట్ టాక్ రావడంతో పాటు దేశంలో ఈ పథకం అమలుచేస్తున్న ఏకైక రాష్ట్రంగా రికార్డులకెక్కింది. సామాన్యుడి ఫేవరెట్ పథకంగా ఇది మారింది.

## ఆరు గ్యారంటీల్లో ఇదీ ఒకటి- మంత్రి ఉత్తమ్

**రేషన్ కార్డుల పంపిణీపై రాష్ట్ర ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..."రేషన్ కార్డుల పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటి. పేదలకు ఆహార భద్రత కల్పించే దిశగా ఒక సంచలనాత్మక నిర్ణయం. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చూస్తున్నాం. పూర్తి పారదర్శకతతో అవినీతిరహిత విధానాన్ని అనుసరించి కార్డులు అందజేస్తున్నాం. సోమవారం దీనిని ప్రారంభిస్తున్నాం" అని పేర్కొన్నారు.**

# మ్యాప్ మారిందోచ్!

## అఖండ భారత్ చిత్రపటంపై అభ్యంతరాలు

- నారా లోకేష్‌కు చిత్రపటం బహుకరించిన ఏపీ బీజేపీ చీఫ్
- తెలంగాణ లేకుండానే ఇచ్చారంటూ నెట్టింట విమర్శలు
- బీజేపీ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్లు
- టీ- బీజేపీ చీఫ్‌కి ఇచ్చిన మ్యాప్‌లో మాత్రం ఉన్న తెలంగాణ







**హైదరాబాద్, మహా:** ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ మంత్రి నారా లోకేష్ కు బహుకరించిన అఖండ భారత్ మ్యాప్ వ్యవహారం తీవ్ర చర్చనీయంగా మారింది. ఏపీ మంత్రి నారా లోకేశ్‌కు ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అఖండ భారత్ చిత్ర పటాన్ని బహుకరించారు. అయితే ఈ చిత్ర పటం వివాదాలకు దారి తీసింది. తెలంగాణ లేకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చిత్రం మ్యాప్‌లో ఉంటుంది. దీంతో నెట్టింట తీవ్ర వివాదం చెలరేగింది. అఖండ భారత్ మ్యాప్‌లో తెలంగాణ ఎక్కడా ఉంది? కావాలనే తెలంగాణను మిస్సింగ్ చేశారని అంటూ ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌పై నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని భౌగోళిక గుర్తింపుని లెక్కచేయకపోవడం బీజేపీ అధికారిక విధానమా? అంటూ విమర్శలు వెల్లువెత్తాయి. పొరపాటైతే మీ పార్టీ నాయకత్వం వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్లు వచ్చాయి.

**కొండను తవ్వి ఎలుకను పట్టినట్టే..**

శనివారం తెలంగాణ బీజేపీ స్టేట్ చీఫ్ మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావును ఏపీ బీజేపీ స్టేట్ చీఫ్ మాధవ్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అయితే ఆయన మరోసారి అఖండ భారత్ చిత్రపటం బహుకరించారు. కానీ ఈ సారి మాత్రం తెలంగాణతో ఉన్న అఖండ భారత్ మ్యాప్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే చిత్రపటం వివాదంపై తెలంగాణ బీజేపీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేసింది. అఖండ భారతావని అమోఘ చరిత్రను అన్వయించే చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడం అంటే కొండను తవ్వి ఎలుకను పట్టినట్టే, కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టే.. అని తెలంగాణ బీజేపీ పేర్కొంది.

### ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ

- తెలంగాణ అభివృద్ధి అంశంపై చర్చ
- సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న సీఎం
- రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతోందని రేవంత్ ఆందోళన

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే అంశంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అనుసంధానంగా రేడియల్ రోడ్లను కూడా నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, తిరిగి చెల్లించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలు చెల్లించడానికే అధిక ఆదాయం ఖర్చు చేయవలసి వస్తోందని అన్నారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# దేశ్ కీ నేత కేసీఆర్ ప్రకటనలకు రూ.266 కోట్లు

## ఇతర రాష్ట్రాల పత్రికల ప్రసన్నానికి భారీ ఖర్చు

**టీఆర్ఎస్.. బీఆర్ఎస్ గా మారినప్పుడు రూ. 244.17 కోట్ల ప్రకటనలు**

**పాలమూరు– రంగారెడ్డి ప్రారంభోత్సవానికే రూ.22.13 కోట్ల ప్రచారం**

**ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, కన్నడ, తమిళం, రాజస్థానీ పత్రికలకు ప్రకటనలు**




**హైదరాబాద్, మహా:** ఎన్నికల ఏడాది 2023 సంవత్సరంలో కేసీఆర్ ప్రకటనలకు ఖర్చు చేసింది రూ. 266 కోట్లు. ఇది తెలుగు, ఉర్దూ పత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్ మెంట్ల లెక్క కాదు. దేశ్ కీ నేతగా ఎదగాలనుకున్న కేసీఆర్ అప్పట్లో పంజాబ్ రైతులకు కూడా తెలంగాణ నుంచి వెళ్లి పరిహారం అందించడంతో పాటు మహారాష్ట్రలోనూ పార్టీ శాఖలు ఏర్పాటు చేసి అక్కడా సభలు నిర్వహించారు. అక్కడి పత్రికలను ప్రసన్నం చేసుకునేందుకు ఏకంగా 266 కోట్లు ఖర్చు చేశారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్ గా మారినపుడు రూ. 244.17 కోట్ల ప్రజాధనాన్ని ప్రకటనల పేరిట పత్రికలకు లబ్ధి చేకూర్చారు. నిర్మాణం పూర్తికాని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవం అంటూ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెప్టెంబరు 16, 17 తేదీల్లో రూ. 22.13 కోట్ల ప్రజాధనాన్ని పది భాషల్లోని పత్రికల్లో ప్రకటనలకు దుర్వినియోగం చేసింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవ ప్రకటనను 13 తెలుగు దినపత్రికలతో పాటు , 7 ఇంగ్లీషు, 3 హిందీ, 6 ఉర్దూ, 2 మరాఠీ పత్రికలు, 296 ఇతర చిన్నా చితకా పత్రికలు 322 మ్యాగజైన్లకు ప్రకటనల కోసం రూ.22,13,55,038 అందించారు. తెలుగు పత్రికలకు రూ.6.57 కోట్లు, ఆంగ్ల పత్రికలకు రూ.7.16కోట్లు, హిందీ పత్రికలకు రూ.3.3కోట్లు, ఉర్దూ పత్రికలకు రూ.98లక్షలు, మరాఠీ పత్రికలకు 1.23 కోట్లను పప్పు బెల్లాల్లా పంచారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ గా మారినపుడు తెలంగాణలో ప్రగతి పథకాల పేరిట ప్రకటనలను పత్రికలకు కేసీఆర్ విడుదల చేశారు. పంజాబ్ రైతుల కుటుంబాలకు కేసీఆర్ ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు పత్రికలకు రూ. 244 కోట్ల రూపాయలను ప్రకటనల పేరిట తెలంగాణ ప్రజాధనాన్ని పంచారు.

**జాతీయ గుర్తింపుకోసం రూ. 244.17 కోట్లు**

2022లో టీఆర్ఎస్ బీఆర్ఎస్ గా మారింది. జాతీయ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్టు కేసీఆర్ ప్రకటించడంతో పాటు తనకు జాతీయ స్థాయి గుర్తింపు రావాలని భావించి ఇక్కడ అమలవుతున్న పథకాలతో కూడిన యాడ్లను అద్భుతంగా డిజైన్లు చేయించి తెలుగే కాక, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, మలయాళం, తమిళం, మరాఠి, ఒరియా, గుజరాతి, బెంగాలి, పంజాబీ ఇలా ఒక్కటేమిటి దేశంలోని చిన్నా చితకా పత్రికల్లో ఇబ్బడి ముబ్బడిగా ప్రకటనలు ఇచ్చుకున్నారు. దీనిపై ఫోరం ఫర్ గుడ్ గవర్నన్స్ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఫిర్యాదు చేసింది. ఆ సమయంలోనూ తెలుగుపత్రికలు, తెలంగాణ పత్రికల కంటే ఇతర రాష్ట్రాల పత్రికలకు తెలంగాణ ప్రజల సొమ్ము ఇబ్బడిముబ్బడిగా పంచారు.

# తులం బంగారం, స్కూటీలు ఏమాయే?

**మహిళలకు నెలకు ఇస్తాన్న రూ.2,500 ఏవీ?**

**సోనియా గాంధీకి పోస్టు కార్డు రాసిన ఎమ్మెల్సీ కవిత**

**సీఎం బస్తీ మే సవాల్ అంటాడు.. మరునాడే పరార్ అంటూ సెటైర్లు**



**రంగారెడ్డి, మహా:** 'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు.. మరునాడే పరార్ అవుతాడు' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క కూడా మాట మీద నిలబడబోరని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఎమ్మెల్సీ కవిత పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న ఎన్నికల హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగులు, వృద్ధులు, మహిళలు సహా ఇతర పింఛన్లు పెంచేలా సోనియా గాంధీ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**కేసీఆర్ జపం చేసుడు తప్ప..**

ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రెండు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు డబ్బులను ఎగవేసిందని కవిత మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామనే పేరు చెప్పి ఉన్న బస్సుల సంఖ్య తగ్గించారని, ఉచిత బస్సు ఇవ్వాల్సిందేనని, అదే సమయంలో బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క కాకునూరు గ్రామ మహిళలకే ఈ 18 నెలల్లో రూ 5 కోట్లు బాకీ పడ్డారని, మన ఇంటి ఆడబిడ్డలకు స్కూటీలు ఇప్పించేందుకు అందరూ ఉద్యమించాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి కింద రూ లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ జపం చేసుడు తప్ప రేవంత్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు కేసీఆర్ హయాంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేయకుండా పక్కనబెట్టారని ఆరోపించారు.

# ఆదాయం వచ్చే పంటలపై దృష్టి పెట్టండి

- రైతులకు మంత్రి తుమ్మల సూచన
- ఆయిల్ పామ్ సాగుకు అన్ని విధాలా సహకరిస్తామని వెల్లడి
- 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్' ప్రారంభోత్సవంలో మంత్రి



**ఖమ్మం, మహా:** ఆదాయం వచ్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురంలో నిర్వహించిన 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్' ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఆయిల్ పామ్ సాగు విషయంలో రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలన్నారు. రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని మంత్రి తుమ్మల చెప్పారు. భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా వక్క మొక్కలు నాటామని తెలిపారు. మే నెలలో కురిసిన వర్షాలతో పంటసాగు ప్రారంభించిన రైతులకు ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు నేడు విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సంపాదకీయం | EDITORIAL | ఆదివారం, హైదరాబాద్ | 13-07-2025
ANN తెలుగు

EDITORIAL
సంపాదకీయం

# కాంగ్రెస్‌కు సానుకూలం.. ప్రతిపక్షాలకు సంకటం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మూడు పార్టీల బలాబలాలను నిర్ణయించే కీలక అంశంగా మారనున్నాయి, సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మక రాజకీయాలు ప్రతిపక్షాలకు గండి కొడుతున్నాయి. బీఆర్ఎస్ నుండి పది మంది ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకోవడం మొదట బీఆర్ఎస్‌ను బలహీనపరచగా, హైడ్రాతో సిటీ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. ఇది హైడరాబాద్ లో కాంగ్రెస్ బలాన్ని పెంచగా, బీఆర్ఎస్‌ను రక్షణాత్మక స్థితిలోకి నెట్టాయి. ఓ వైపు జూబ్లీహిల్స్ బైపోల్, మరోవైపు గోషామహల్ లో రాజాసింగ్ బిజెపికి రాంరాం రాజకీయాల నడుమ బీసీ రిజర్వేషన్లు, రేషన్ కార్డుల పంపిణీ అంశాలతో కాంగ్రెస్ ఉత్సాహంగా ముందువరుసలో ఉంది. కాంగ్రెస్ తెలంగాణ రాజకీయాల్లో పైచేయి సాధించగా, బీజేపీ రాష్ట్రంలో తన ప్రభావాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, బీసీ రిజర్వేషన్ల అంశంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. **- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**


కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

తెలంగాణ పాలిటిక్స్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేందుకే ప్రారంభించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ పంథా వారికే షాకులిస్తోంది. కౌంటర్ ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే పంథా ఎంచుకుని పక్కా సమాచారంతో వరుస పీపీటీలు ఇవ్వడంతో బిఆర్ఎస్ ఆత్మరక్షణలో పడింది. ఈ పవర్ నుండి ఎలా కవర్ చేసుకోవాలో తెలియక సతమతమవుతోంది. బనకచర్ల వివాదాన్ని లేవనెత్తిన బిఆర్ఎస్.. చివరకు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ కు, మంత్రి ఉత్తమ్ కు మైలేజీ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్ల అంశం బీజేపీకి సవాల్‌గా మారింది. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్‌ను పెంచడం, కేంద్రం ఆమోదం కోసం వేచి ఉండటం వల్ల ఆ పార్టీ నేతలు ఒత్తిడిలో ఉన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా దూసుకుపోతున్నారు. బనకచర్లకు బ్రేక్ లు వేయడంతో పాటు వరుస పవర్ పాయింట్ ప్రజంటేషన్ లతో పదేళ్ళు నీళ్ళపాఠమే చదివి ప్రాజెక్టులన్నీ పెండింగ్ పెట్టి రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ తీరును ఎండగడుతున్నారు. బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని కేబినెట్ ఆమోదించడం ద్వారా బీజేపీపైనా ఒత్తిడి పెంచారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో చేయాల్సిందంతా చేస్తూనే వ్యూహాత్మకంగా విపక్షాలను చక్రబంధంలో ఉంచుతున్నారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళపథకాలు హిట్ కాగా.. ఇపుడు రేషన్ కార్డుల పంపిణీని ఈనెల 14న ప్రారంభించనున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై రేవంత్ రెడ్డి కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీసంఘాలన్నీ కదిలివచ్చాయి. అందరినీ కదిలించడంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ సక్సెస్ అయ్యారు. కాంగ్రెస్ నిర్ణయంపై సహజంగా విపక్షాలు ఏదో ఒక లోపం చూపి రాజకీయం చేస్తాయి. కానీ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇది తమ ఘనతేనంటూ సంబరాలు చేయగా, బిసిలను మోసం చేశారంటూ బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేపట్టారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అనేది కాంగ్రెస్ పార్టీ నినాదం.. ఎన్నికల హామీ కాగా, తన జాగృతి వల్లే జరిగిందంటూ కవిత రంగులు పూసుకుంటూ కాంగ్రెస్ శ్రేణులను మించి సంబురం చేయడం రాజకీయవర్గాలకే విస్మయం కలిగించేదే. మరోవైపు జాతీయ మీడియా ఇంటర్వ్యూలలో తనకు కేటీఆర్ కు మధ్య విభేదాలు లేవని, పార్టీలో కొన్ని దయ్యాలు ఉన్నాయని.. పార్టీని ప్రక్షాళన చేసి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని చెబుతున్నారు. కవిత రాజకీయ కార్యాచరణలో అస్పష్టత, గందరగోళం, తొందరపాటు కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకుల విశ్లేషణ. బీఆర్ఎస్‌ను పునరుజ్జీవనం చేయడం లేదా "ప్రక్షాళన" కవితతో సాధ్యమవుతుందని అనుకోవడం కష్టం.




> ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా దూసుకుపోతున్నారు. బనకచర్లకు బ్రేక్ లు వేయడంతో పాటు వరుస పవర్ పాయింట్ ప్రజంటేషన్ లతో పదేళ్ళు నీళ్ళపాఠమే చదివి ప్రాజెక్టులన్నీ పెండింగ్ పెట్టి రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ తీరును ఎండగడుతున్నారు. బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని కేబినెట్ ఆమోదించడం ద్వారా బీజేపీపైనా ఒత్తిడి పెంచారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో చేయాల్సిందంతా చేస్తూనే వ్యూహాత్మకంగా విపక్షాలను చక్రబంధంలో ఉంచుతున్నారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళపథకాలు హిట్ కాగా.. ఇపుడు రేషన్ కార్డుల పంపిణీని ఈనెల 14న ప్రారంభించనున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై రేవంత్ రెడ్డి కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీసంఘాలన్నీ కదిలివచ్చాయి. అందరినీ కదిలించడంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ సక్సెస్ అయ్యారు.

> జూబ్లిహిల్స్ భౌగోళిక రాజకీయ పరిస్థితి అధికారపార్టీకి సానుకూలంగా ఉంది. రేవంత్ రెడ్డి చేపట్టిన హైడ్రా వంటి కార్యక్రమాలు, సిటీ అభివృద్ధిపై దృష్టి జూబ్లిహిల్స్ వంటి ప్రాంతాల్లో ఓటర్లను ఆకర్షిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా, ఈగల్ తో పాటు శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండడం సిటీ ప్రజలను ఆకట్టుకుంటోంది.

పార్టీ 2023 ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకపోవడం, అంతర్గత సమస్యలు వల్ల బలహీనపడింది. పార్టీని మళ్లీ అనుసంధానం చేయడానికి స్పష్టమైన వ్యూహం అవసరం, ఇది ప్రస్తుతం కనిపించడం లేదు.

కాంగ్రెస్ జూబ్లిహిల్స్ ఉప ఎన్నికపై పూర్తి విశ్వాసంతో ఉంది. రాష్ట్రవ్యాప్త బలం, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, జూబ్లిహిల్స్ జాగ్రఫీ సానుకూలంగా ఉంది. రేవంత్ రెడ్డి హైడ్రా వంటి కార్యక్రమాలు, సిటీ అభివృద్ధిపై దృష్టి జూబ్లిహిల్స్ వంటి ప్రాంతాల్లో ఓటర్లను ఆకర్షిస్తున్నాయి. బీఆర్ఎస్ అంతర్గత సమస్యలు, నాయకుల డిఫెక్షన్ వల్ల వారి స్థానం బలహీనపడింది, ఇది కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తోంది. అయితే అభ్యర్థుల ఎంపిక, అంతర్గత రాజకీయాలు కీలకం కానున్నాయి. మైనారిటీ ఓట్లు ఇక్కడ కీలకం కాగా, లోక్ సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఆధిక్యం సాధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా, ఈగల్ తో పాటు శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండడం సిటీ ప్రజలను ఆకట్టుకుంటోంది.

> బనకచర్ల వివాదాన్ని లేవనెత్తిన బిఆర్ఎస్.. చివరకు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ కు, మంత్రి ఉత్తమ్ కు మైలేజీ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్ల అంశం బీజేపీకి సవాల్‌గా మారింది.

రామచందర్ రావుకు రాష్ట్ర పీఠం దక్కింది. ఇదే సందర్భంలో రాజాసింగ్ పై వేటు కోసం ఎంతోకాలంగా వెయిట్ చేస్తున్న నేతలకు ఉపశమనం దక్కింది. హిందుత్వ ఎజెండాతో పాపులర్ అయిన రాజాసింగ్ సిద్ధాంతం విషయంలో తిరుగులేకున్నా నియోజకవర్గ రాజకీయాల్లో మాత్రం బిజెపి పెద్దలను ముప్పుతిప్పలు పెట్టేవాడన్న ప్రచారముంది. అందుకే ఆయన రాజీనామా ఆమోదానికి అంతరూ తలా ఒక చేయి వేసినట్లు తెలుస్తోంది. ఇక పార్టీకి రాజీనామా విషయంలో తొందరపడ్డ రాజాసింగ్ మరో పార్టీలో చేరే విషయంలో తొందరపడే అవకాశాలు కనిపించడం లేదు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం కాంగ్రెస్ తిరిగి పై చేయి సాధించిన వాతావరణం కనబడుతున్నది.

పవర్ పాయింట్ కాంగ్రెస్, రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2023 ఎన్నికల విజయంతో కొనసాగుతోంది కవర్ పాయింట్ బీఆర్ఎస్, తమ స్థానాన్ని రక్షించుకోవడానికి ప్రయత్నిస్తోంది. రేవంత్ వ్యూహాలు ప్రతిపక్షాలను ఒత్తిడిలో పెట్టడం, హామీల అమలు, నాయకుల ఆకర్షణ. బీసీ రిజర్వేషన్ సవాల్ బీజేపీకి సవాల్, 42% రిజర్వేషన్ బిల్లు కేంద్ర ఆమోదం కోసం వేచి ఉండటం. కవిత ఆందోళనల ఫలితం తాత్కాలిక ఒత్తిడి మాత్రమే, దీర్ఘకాలిక ఫలితాలు కనిపించడం లేదు. బీఆర్ఎస్ ప్రక్షాళన కవితతో సాధ్యమవుతుందని అనుకోవడం కష్టం, అంతర్గత సమస్యలు ఉన్నాయి. జూబ్లిహిల్స్ విశ్వాసం కాంగ్రెస్ బలం, హైడ్రా వంటి కార్యక్రమాలు, బీఆర్ఎస్ బలహీనత.

# సంస్కృతికి దర్పణం.. భక్తితో సమర్పణం బోనం

చెడునునుమాడి శిష్ట రక్షణకు దేవతలు ఎన్నో అవతారాల్లో పురాణాల్లో మనకు కనిపిస్తారు. ఈసకల దేవతలకు మూలం ఆదిపరాశక్తి. ఆశక్తిని అనేక రూపాల్లో , అనేక సంప్రదాయాల్లో పూజించటం భారతీయంలో ఒక విశేషం. ఆ పరంపరలో శక్తి మాతను భక్తిభావంతోపుజించే విశేష వేడుకలే బోనాల ఉత్సవాలు, తరతరాలుగా జనసమూహంలో ఉన్న నమ్మకాలు, సంప్రదాయాలు ఆచార రూపంగా నిలిచినదే బోనాల పండుగ వేడుక. ఎన్నో రూపాల్లో ప్రజల కడగండ్లను తీర్చే అమ్మవారికి భక్తితో నైవేద్యం సమర్పించే బోనాల పండుగ ఆషాడమాసం వచ్చిందంటే చాలు, తెలంగాణ ప్రాంతమంతా జరుపుకునే బోనాల పండుగ సంరంభం. ఈ పండుగ ఆషాడం నెలరోజులూ భక్తిభావంతో జరుపుకునే పండుగగా చెప్పుకోవచ్చు. ప్రతి ఇంటి గుమ్మాలకు, ప్రతి వీధివీధికి వేపాకు మండలు కడ్తారు. కనుక ఆ వేపాకులో ఉండే గుణం ఆ క్రిమికీటకాలను నాశనం చేస్తుంది కాబట్టి ఈ పండగలో వేపాకులు ప్రధానంగా వాడుతారు. వేపాకులో ఉన్న గుణం వల్ల ఎటువంటి అంటువ్యాధులు మన జోలికిరావు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన నాటి నుండి బోనాల పండుగ ఏర్పాట్లను ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం గమనార్హం. ముఖ్యంగా తెలంగాణ జంట నగర వాసులు పూర్తి, భక్తి విశ్వాసాలతో, ఆయాదేవాలయాల్లో మొక్కుబడులు చెల్లించేందుకు వేకువ నుండి వరుసగా బారులు తీరిన మహిళలు మొఖాన పసుపు, సింధూరం తలపై బోనం పెట్టుకుని, సంప్రదాయ దుస్తులతో, అలంకారాలతో స్త్రీలు, కుటుంబ సమేతంగావెంట తోడ్కొని పోతూన్న పోతురాజులు ఎర్రని దుస్తులతో, కాళ్ళకు గజ్జెలు ధరించి విన్యాసాలు నృత్యంతో, శివసత్తుల పూనకాలు, హొరెత్తించే దప్పుల చప్పుళ్ళు, ఊయ్యాల తొట్టెలు పట్టుకుని ఊరేగుతూ దేవాలయాలకు నడిచి వెళుతూ సాగే భక్తజన సమూహంతో కదిలి వెళ్తూ జరుపుకునే ఈ పండుగ కొంత రౌద్రం కొంత శాంతం మేళవింపుగా ఉంటుంది. ఏ గల్లీలో చూసినా సందడే సందడి.

**బోనాలు పండుగ ప్రాశస్త్యము**

పండుగ చరిత్ర 1813లో హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో ప్లేగువ్యాధి వ్యాప్తి చెందడంతో వేలాది మంది ప్రాణాలు కోల్పోతుంటే ఒకసైనిక బెటాలియన్ను ఉజ్జయిన్లు మోహరించారు. హైదరాబాద్లో ప్లేగు వ్యాధి మరింతగా వ్యాప్తి చెందడంతో ప్రజలు ఆందోళన చెందుతున్న క్రమంలో, ఆ పరిస్థితుల్లో మిలిటరీ బెటాలియన్ మధ్యప్రదేశ్లోని ఉజ్జయిని మహాంకాళి ఆలయంలో మాతృదేవతకు ప్రార్ధనలు చేసి, ప్రజలు అంటువ్యాధుల నుండి విముక్తి పొందడం కొరకు మహాకాళి విగ్రహాన్ని సికింద్రాబాద్ మొండామార్కెట్లో ప్రసిద్ధి చెందిన ఆ ప్రదేశంలో ఉన్న దేవాలయంలో ఉజ్జయిని మహాకాళిని ప్రతిష్ఠించడంతో, నాటి నుండి జంట నగరాల నలుమూలల నుండి భక్తులు ఆశేషంగా కదలివచ్చి మహాకాళి అమ్మవారికి బోనాలు సమర్పించడంతో ప్లేగువ్యాధి నుండి విముక్తి పొందినట్లుగా చెప్పుకుంటారు. ప్రజలు ఆనాటి నుండి ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో మహాకాళికి బోనాలు సమర్పించడం అనవాయితీగా వస్తున్న సంప్రదాయంగా పేర్కొనవచ్చు. 1869లోనూ జంట నగరాలలో మలేరియా ప్రబలడంతో తీవ్ర ప్రాణ నష్టం సంభవించినదరిమిలా, ఆనాడు సైతం మహాకాళీ అమ్మవారిని ప్రసన్నం చేసుకొనే పేరిట తొలి బోనాల జాతర నిర్వహించారు. తరువాత నిజాం నవాబు కూడా ఈ ఉత్సవాలు అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్పటికి ఆ అనవాయితీ అంగరంగ వైభవంగా కొనసాగుతూవస్తోంది.

**బోనాలు**

బోనాలు సాధారణంగా జూలై / ఆగస్టులో వచ్చే ఆషాడ మాసం సందర్భంగా జరుపుకుంటారు. బోనం అంంటే తెలుగులో భోజనం అని అర్ధం. ఇది మాతృదేవికి నైవేద్యం. ఇంట్లో ఉన్న జానపద ప్రజలు పాలు, బెల్లంతో పాటు నూనె మట్టి లేదా ఇత్తడి కుండలో వండుతారు, వీటిని వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను (బోనమ్) చేసిన నైవేద్యం తమతలపై పెట్టుకొని దేవాలయంలోని మాతృదేవతకు బోనంతో పాటు పసుపు, కుంకుమలు, చీరలు, జాకెట్లు ఇంకా గాజులు మరియు దేవతకు వారి వారి మొక్కిన మొక్కు బడిని అనుసరించి సమర్పించుకుంటారు. బోనాలులో హైదరాబాద్, సికింద్రాబాద్ నగర వీధివీధిలో (గల్లిగల్లీకి) అమ్మవార్లుగా పూజించే మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, డొక్కలమ్మ, పెదమ్మ, పోలేరమ్మ, ముత్యాలమ్మ, అంకలమ్మ, మరేమ్మ, నూకాలమ్మ, పెద్దమ్మ మొదలైన వివిధ రూపాల్లో కొలువైన ఒక్కొక్క దేవతకు తమశక్తి కొలది బోనం నైవేద్యంగా సమర్పిస్తారు. బోనం ఎత్తుకున్న మహిళను అమ్మవారి అంశగా భావిస్తారు. తల్లిగారింటికి కుమార్తె వచ్చినట్లుగా అమ్మవారికి నైవేద్యంతో పాటు పట్టుచీరలు, రకరకాలకానుకలు సమర్పించి వడిబియ్యం పోస్తారు. ప్రకృతిని, అమ్మవారిని... వెరసి సమాజాన్ని గౌరవించడంగా బోనం అంతర్యాన్ని చెప్పుకోవచ్చు. గోల్కొండ కోట మీద ఉన్నజగదాంబిక ఆలయంలో మొదలయిన బోనాల ఉత్సవాలు బల్కంపేట ఎల్లమ్మ, సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి, లాల్దర్వాజ సింహవాహిని,



ఇలా ఒక్కోదేవాలయంలో ఒక్కోదేవతగా ఆరాధించబడతారు. బోనాల పండుగలో ముఖ్యమైనది బలి. ప్రధానంగా బోనాల పండుగకు మేకలను, గొర్రెలను, కోళ్లను అమ్మవారికి బలి ఇస్తారు. ఈ బలికి కూడా శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. సాధారణంగా ఈ ఆషాఢమాసంలో మొదలయ్యే వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు మనుషుల కన్నా ముందు కోళ్లకు, మేకలకు, గొర్రెలకు మొదలైన వాటికీ త్వరగా సోకే అవకాశం ఉంది కనుక ఆ వ్యాధి బారినపడక ముందే వాటిని బలి ఇవ్వడం గమనార్హం.

**ఆచారం**

ఒక్కో ప్రాంతంలో ఒక్కో చరిత్రగా బోనాల పండుగ హైదరాబాద్, సికింద్రాబాద్ నగర వాసుల జీవనంలో గ్రామ దేవతలకు బోనాల సంస్కృతిని నిజాం నవాబుల కాలం నుంచే పండుగ జరుపుకొనేవారు. ఏటా వర్షాకాలంలో వచ్చే మహమ్మారుల బారి నుంచి రక్షించాలని ప్రకృతి వేడుకుంటూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. బోనాలు నగరంలో నివివిధ ప్రాంతాలలో జరుపుకునే ఆచారంగా వస్తున్న సాంప్రదాయం ఆషాడం మొదటి ఆదివారం సందర్భంగా, గోల్కొండ కోట వద్ద తొలి బోనంతో వేడుకలు ప్రారంభమవుతాయి, తరువాత బల్కంపేటలోని ఎల్లమ్మ కళ్యాణం బోనం సమర్పణ, మూడవ ఆదివారం సికింద్రాబాద్లోని ఉజ్జయిని మహాకాళి ఆలయానికి లక్షల మంది భక్తులు మహాకాళికి బోనం సమర్పించేందుకు తలపై బోనంతో పాటు పసుపు, కుంకుమలు, వేపాకులతో అలంకరించిన కుండలతో బయలు దేరిన భక్తులు ఆరోజంతా తండోపతండాలుగా నగరం నలు మూలల నుంచి తరలివచ్చిన జనంతో అంబరాన్నంటే సంబరాలతో మేళతాళాలతో అలంకరించిన తొట్టెలతో బోనం సమర్పించడానికి దేవాలయాలకు కదిలివస్తారు. ఆ సంబరాన్ని చూసేందుకు రెండు కళ్ళు చాలవు. తదుపరి ఆఖరి వారం హైదరాబాద్, సికింద్రాబాద్ నగరంలోని (గల్లిగల్లీ) దేవాలయాలన్నీ ఒకే రోజు ఆయా ప్రాంత దేవతలకు బోనం సమర్పించుకుంటారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు, ఆభరణాలు ధరించిన వారై తల మీద బోనం సమర్పించడానికి సిద్ధమైన కుండలతో, ఆ ప్రాంతంలో మారు మ్రోగుతున్న భాజా భజంత్రీలకు లయబద్ధమైన నృత్యం చేస్తూ కదిలి వస్తుంటారు. బోనం అంటే భోజనం. అమ్మ వారికి నైవేద్యాన్ని (భోజనాన్ని) కృతజ్ఞతతో సమర్పించే పండగ బోనాలు. నిత్యం ప్రకృతి రూపంలో, ప్రతి కదలిక లో మనల్ని కాపాడే అమ్మ వారు ఎన్నో రూపాల్లో దర్శనమిస్తుంది. ఆ దేవతలను ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకుంటూ బోనంతో పాటు, రక రకాల ఉయ్యాల తొట్టెలను సమర్పిస్తారు. మనిషి జీవితానికి ప్రతీకగా చాలా మంది మట్టికుండలో బోనాన్ని సమర్పిస్తారు. బెల్లం, పాలు, పెరుగు లాంటి వాటితో కలిపి చేసిన అన్నాన్ని బోనం కుండలో పెట్టి వేపాకులతో అలంకరించి, దానిపైన మూతలో దీపాన్ని ఉంచుతారు. మొదటగా దాన్ని ఇంట్లో దేవుడి దగ్గర ఉంచి ఇంటిల్లి పాదీ భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. తర్వాత బోనం తలకెత్తుకుని వెళ్లి అమ్మ వారికి బోనం సమర్పిస్తారు.

**పోతురాజు**

పోతురాజు ఎర్రటి ధోతి, చీల మండల దగ్గర గజ్జెలు ధరిస్తాడు. పోతురాజు శరీరం పై పసుపును దట్టించి నుదిటి పై సింధూరంతో కనిపిస్తూ కదిలి వస్తున్న పోతురాజు అద్భుతమైన ఢమ్ము నృత్యం చేస్తూ సందడి చేస్తారు. పోతురాజు, మాతృ దేవత యొక్క సోదరుడిగా పరిగణించ బడతాడు. బోనాల పండుగ లో పోతరాజుల విన్యాసాలు, రంగం లాంటివి ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయి.

**విందు..**

దేవతకు సమర్పించిన బోనం, తదుపరి అమ్మ వారి నైవేద్యాన్ని ఇంటికి తీసుకొని వెళ్ళి బంధుమిత్రులతో పంచుకుంటారు.

**రంగం**

అసలు పండుగ మరుసటి రోజు ఉదయం తర్వాత రంగం, ఒక స్త్రీపై మహాకాళి దేవత ఆవహించి భవిష్యత్తు గురించి సమాచారం అడిగినప్పుడు మరుసటి సంవత్సరం గురించి ఆమె (మహాకాళి) ముందే కష్ట సుఖాలు చెబుతుండడం అనవాయితీగా వస్తున్న ఆచారంగా భక్తుల విశ్వాసం.

**ఘటం (అమ్మ వారి ఊరేగింపు)**


బోనాల పండుగలో ముఖ్యమైన ఘట్టం అమ్మవారి ఊరేగింపు ఊరేగింపు సమయంలో అమ్మ వారి రథం ముందు డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, వేపాకులతో పాటు, గుగ్గిలం పొగ వేస్తారు. ఈ ఊరేగింపుకి కూడా కారణాలు ఉన్నాయి. ఊరేగింపు సమయంలో దప్పు చప్పుళ్ల ఆ చప్పుళ్లతో పాటు పోతరాజులు నృత్యం చేస్తూ అరుస్తారు. అప్పుడు ఆ డప్పు చప్పుడు పోతరాజుల అరుపుకు ఊర్లో ఉన్న కొన్ని ప్రమాదకరమైన జంతువులు భయంతో పారిపోతాయి. అమ్మవారి ఊరేగింపు సమయంలో అమ్మవారికి గుగ్గిలం పొగవేస్తారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే దోమలు, ఇతర క్రిమికీటకాల నుండి రక్షణకు ఈ పొగ వేయడంతో, ఆ పొగ వల్ల క్రిమి కీటకాదులు నశిస్తాయి. తద్వారా అంతర్లీనంగా సమాజ శ్రేయస్సుకు హితం కోరే విధంగా బోనాల పండుగ నేపథ్యం ఉంటుందన్నది సుస్పష్టం. ఘటం ఒక రాగికుండను సూచిస్తుంది. ఇది తల్లి దేవత రూపంలో అలంకరించబడి పూజారి చేత తీసుకువెళ్ళ బడి, సాంప్రదాయ ధోతిని అలంకరిస్తుంది మరియు అతని శరీరం పూర్తిగా పసుపు రంగులో ఉంటుంది. పండుగ మొదటి రోజు నుండి చివరి రోజు వరకు నీటిలోమునిగితే ఘాటం ఊరేగింపుగా తీసుకుంటారు. ఘటం డ్రమ్స్ (వాయిద్యాల)తో పాటు వస్తుంది. సాధారణంగా హరి బౌలిలోని అక్కన్నమదన్నా ఆలయానికి చెందిన ఘటం ఊరేగింపుకు నాయకత్వం వహిస్తుంది. జంట నగరాల్లోని మహాకాళి, ఇంకా ఇతర ప్రసిద్ధదేవాలయాల నుండి ఘటములు ఊరేగింపుగా చేరి, ఇక్కడ సమావేశమవుతారు. ఈ ఘటాల ఊరేగింపు అందంగా, ఆకర్షణీయంగా భక్తుల హృదయాలను ఆకట్టుకునే విధంగా ఉండటంతో భక్తులు సమూహంగా తరలివచ్చి ఊరేగింపు వెంటసాగుతూ కోలాహలంగా సంబరాలు చేసుకుంటారు. చివరగా నయాపూల్ వద్ద ఘటాల నిమజ్జనంతో బోనాల పండుగ ముగుస్తుంది.


- శారదశృంగేరి
ఆధ్యాత్మ రచయిత్రి, 9490 26 1119

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

## అమ్మవారి ఆలయాలకు ప్రభుత్వం నిధులు విడుదల

**పలు అమ్మవారి ఆలయాల అభివృద్ధికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, మహా ;** మైలార్ దేవ్ పలి డివిజన్ పరిధిలో శివరాంపల్లి రాందేవ్ బాబా ఆలయం ఆవరణలో శనివారం బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయాలు కోసం ప్రభుత్వం 27 లక్షల రూపాయలు నిధులను విడుదల చేసింది. మైలార్దేవపల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్, శాస్త్రి పురం డివిజన్ల పరిధిలోని అమ్మవారి ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు, బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మొత్తం రూ. 27 లక్షల 79 ఆలయ కమిటీల ప్రతినిధులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ నిధులు బోనాల పండుగ సందర్భంగా ఆలయాల అలంకరణ, విద్యుద్దీకరణ, భక్తుల సౌకర్యాలు, పండుగ నిర్వహణకు వినియోగించబడతాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, ఈ పండుగను భక్తులు ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలోఎండోమెంట్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి, సిద్దులగుట్ట ఈఓ రామ శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటితో మొదలు కానున్న బోనాలు

## ముస్తాబైన అమ్మవారి ఆలయాలు

### మంకాల్‌లో మొదటి బోనం

### అంగరంగ వైభవంగా మహంకాళి బోనాల జాతర



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:**

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన బోనాల పండుగ. రాష్ట్రంలో కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జరుపుకునే పండగ బోనాల పండుగ. గత నెలలో గోల్కొండ బోనాలతో సురువైన బోనాలు. సికింద్రాబాద్ లస్కర్ మహంకాళి బోనాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. ప్రత్యేకంగా బోనాల పండుగకు ప్రభుత్వం నిధులు వెచ్చించి ప్రజల గౌరవాన్ని పెంచేలా, రాష్ట్రవ్యాప్తంగా బోనాలను ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహిస్తుంటారు.

**నేడు రంగారెడ్డి జిల్లాలో మొదలు కానున్నాయి**

బోనాల పండుగ సందర్భంగా జిల్లాలోని మహంకాళి అమ్మవారి ఆలయాలు విద్యుత్ కాంతులతో, రంగులతో, మామిడాకుల తోరణాలతో ముస్తాబయ్యాయి. శివసత్తుల శిగాలతో, పోతురాజుల ఆటలతో, బోనమెత్తిన ఆడపడుచులు అందరూ కలిసిమెలిసి ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించడం జరుగుతుంది.

**లస్కర్ బోనాల తర్వాత,**
**మంకాల్ మహంకాళి బోనాలు...**

లస్కర్ బోనాల తర్వాత అంతటి ప్రాముఖ్యత గాంచిన మంఖాల గ్రామంలోని బోనాల పండుగ ప్రసిద్ధి చెందింది. ఆనాటి ఆనవాయితీగా లస్కర్ మహంకాళి బోనాల తర్వాత మొదలయ్యేది, రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం మండలం మంఖాల గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ మహంకాళి దేవి బోనాల జాతర. మంఖాల గ్రామంలోని మహంకాళి అమ్మవారికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని స్థానికులు చెబుతుంటారు ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నిర్వహించే ఈ బోనాల జాతరకు, గ్రామం నుంచే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ఆడపడుచులు, అమ్మవారికి బోనాలను సమర్పించి వాళ్ళ మొక్కులు చెల్లించి, అమ్మవారిని దర్శించుకుంటారని ఆలయ అర్చకులు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలోని శంషాబాద్ ఇబ్రహీంపట్నం, షాద్నగర్, చేవెళ్ల, ఆమనగల్ ప్రాంతాలలో మహంకాళి బోనాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.

## ఆలయానికి వెళ్లే దారి దుస్థితి

**బస్తీలలో పడకేసిన సానిటేషన్... అధికారులకు పట్టింపు ఏది**





**రాజేంద్రనగర్ మహా ;** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహడ్ లో ఆదివారం జరుగనున్న బోనాల పండగకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం అమ్మవారి ఆలయాలకు ఆడపడుచులు మహిళలు బోనమెత్తుకొని రోడ్లపై నడుచుకుంటూ వెళ్తుంటే గుంతల్లో కంకర పోశారు. ఆ కంకర రాళ్లు మహిళలకు గుచ్చుకుంటాయి. గగనపహాడ్ లోని రోడ్ల దుస్థితి దయనీయంగా మారింది. ప్రశ్నించేవారు లేక అడిగే దిక్కు లేక జిహెచ్ఎంసి అధికారుల అలసత్వంతో శానిటేషన్ పడకేసింది. తెలంగాణ ప్రజలు ఆరాధించే అమ్మవారి బోనాల పండుగాను ఆదివారం నిర్వహిస్తారు. గగనపహాడ్ వాసులు తమ ప్రాంతంలోని రోడ్డు దుస్థితిని చూసి స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రారంభించిన రోడ్డు పనులు నెలలు గడవకముందే రోడ్ల పరిస్థితి గుంతల మయంగా మారింది. గుంతలకు జిహెచ్ఎంసి అధికారులు అలసత్వం శానిటేషన్ పడకేయడంతో గుంతలలో డ్రైనేజీ నీరు పొంగి పొర్లతో రోడ్డుపై వెళ్తుంది. పండగ పూట అమ్మవారికి మహిళలు బోనంసమర్పించే రహదారులు డ్రైనేజీ నీరుతో పొంగిపొర్లుతూ గుంతల మయంగా మారింది. గగన్ పహాడ్ వాసులకు రోడ్లు నరకంగా మారాయి. పండుగ వేళ పిల్లలు వృద్ధులు మహిళలకు రోడ్లు ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించాలని స్థానికుల డిమాండ్.

## కోలివింగ్ హాస్టల్స్ పై చర్యలు తీసుకోవాలని ఏసీపికి ఫిర్యాదు చేసిన బీజేవైఎం నేతలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** కొలివింగ్ హాస్టల్స్ పై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజుకు, బీజేపీ, బీజేవైఎం నేతలు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో గల హాస్టల్స్ లో విష సంస్కృతిని ప్రోత్సహించేలాగా కోలీవింగ్ పద్ధతి పెట్టడం వలన ఆదిభట్ల, మంగళపల్లి, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు, యువత చెడిపోయే అవకాశం ఉందని, అలాంటి హాస్టల్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నావాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజుకు ఫిర్యాదు పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర, బీజేవైఎం ఆదిభట్ల అధ్యక్షులు వినయ్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప, బీజేవైఎం జిల్లా కార్యదర్శి విజయ్ రజక్, బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ శశిధర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడం తన కర్తవ్యం



- ఎనిమిది కోట్ల నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో 8 కోట్ల 46 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు చేశారు. శనివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ, కమ్మ గూడ, మన్నె గూడ, తుర్క యాంజాల్ వార్డులలో పలు అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ఆరంభమైన నాటి నుండి గతంలో ఎన్నడూ లేనంతగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పదంలో ముందుకెళ్తుందని అన్నారు. ప్రజలకు సేవ చేయడం తమ కర్తవ్యమని గుర్తు చేస్తూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరు అరెస్ట్, మరో ఇద్దరు పరార్



**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుని పై అత్యయత్నానికి ప్రయత్నించిన కేసులో ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ లో నివసించే మహమ్మద్ రెహాన్ జెప్టో లో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. డ్యూటీ సమయంలో మహమ్మద్ రెహాన్ తో స్టోర్ లో పనిచేసే రైడర్ మహమ్మద్ సలేమాన్, మహమ్మద్ యూనిస్ అనే యువకులు ఉద్దేశపూర్వకంగా గొడవ పెట్టుకుని, మహమ్మద్ ఇమ్రాన్, కలీం తో కలిసి పదునైన ఆయుధంతో రెహాన్ భుజం, తొడ పై దాడిచేశారు. మహమ్మద్ రెహాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మహమ్మద్ సలేమాన్, మహమ్మద్ యూనిస్ లను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. మరో ఇద్దరు నిందితులు మహమ్మద్ ఇమ్రాన్, కలీం పరారీలో ఉన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**రాజేంద్రనగర్ మహా ;** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవై మరియు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి.ఎస్. నరసింహ న్యాయమూర్తి ని కలిసి శాల తో సత్కరించి అభినందించారు. భూషణ్ రామకృష్ణ గవైతో కొద్దిసేపు ఏకాంతంలో సంభాషించారు. వారిని కలవడం ప్రేరణ కలిగించే క్షణం అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ కృషి నిజంగా ప్రశంసనీయంని కైలాస్ నగేష్ అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రేమ్ రాజ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మైపాల్ రెడ్డి. పొల్యూషన్ బోర్డ్ మాజీ అధ్యక్షులు బిజెపి నాయకులు ప్రదీప్ రెడ్డి, కిషోర్, దేవేందర్, వంశీ యాదవ్, డీఎల్ స్వామి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు వాటి బకాయిలు వెంటనే చెల్లించాలి



**జాగృతి అధ్యక్షురాలు కవిత**

**కవితకు హారతితో అభిమానుల స్వాగతం**

**షాద్ నగర్, మహా:** గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు హామీల తాలుకా బకాయిలు వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం వేముల్ నర్వ, కాకునూర్ గ్రామాల్లో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత పర్యటించారు.వేమూల్ నర్వ గ్రామంలో జాగృతి కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం కాకునూర్ గ్రామంలో పోస్ట్ కార్డు ఉద్యమంలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. కవిత మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రజలకు హామీలు ఇచ్చి గద్దెనెక్కరన్నారు. ప్రతి ఇంటి ఆడపడుచుకు ప్రతినెల ఇస్తానన్న గృహ లక్ష్మి హామీ 2,500 చొప్పున ఇప్పటివరకు అయినా 18 నెలలు పూర్తి బకాయిలను వెంటనే వారివారి అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కళ్యాణాలు చేసుకున్న యువ జంటకు కళ్యాణ లక్ష్మి తరపున ఇస్తానని హామీ ఇచ్చిన ఇవ్వాల్సిన తులం బంగారం ఇవ్వాలన్నారు. వృద్ధాప్య పింఛన్లు పెంచడం మాట పక్కన పెడితే, గత మూడు నెలలుగా వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం దారుణంగా దెబ్బతిన్నదన్నారు. కాంగ్రెస్ తరపున ఓట్లు అడగటానికి వచ్చే ప్రజాప్రతినిధులను గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఐక్యంగా సాగుదాం



**ఆదిలాబాద్, మహా:** బస్సుల యజమానులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉండి ముందుకు సాగుతామని తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్ ఆపరేటర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మల్లేశం కోరారు. హైదరాబాద్ నుండి వచ్చిన అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు స్థానిక టీ ఎన్జీఓ భవన్ లో శనివారం సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించారు. జిల్లా అసోసియేషన్ సభ్యులతో కలిసి సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణ పై చర్చించారు. అనంతరం జిల్లా సభ్యులతో రాష్ట్ర అసోసియేషన్ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ బస్సుల యజమానులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కారానికిగానూ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా సభ్యులను చేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా నుండి కలుపుకుని పోతూ ఐక్యంగా ఉంటూ పోరాడతామని తెలిపారు. ఉపాధి కరవై అనేక ఇబ్బందులు పడుతున్నామని, ట్యాక్స్ లు చెల్లించేందుకు అవస్థలు పడుతున్నట్లు పేర్కొన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లాల పర్యటన చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమం లో ట్రావెల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రమోద్ ఖత్రి, ప్రధాన కార్యదర్శి సౌకత్ హుసేన్, ఇమ్రాన్, మహేందర్, పాషా, సదక్ అలీ, ఉరాడే సుభాష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం




**ఆదిలాబాద్, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయడం హర్షనీయమని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విధానాలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మేకల అశోక్, నర్సింలు, నూటెంకి సత్యనారాయణ,దోడ అశోక్, సతీష్ సింగ్, ఎన్నవార్ రాజు, ప్రచార కార్యదర్శి దాముక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల గుట్టు రట్టు

- నిందితుని అరెస్ట్ రిమాండ్ కు తరలించిన పోలీసులు
- టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు, రెవెన్యూ అధికారుల నేతృత్వంలో దాడి




**వరంగల్ మహా ;** వరంగల్ మహా నగరంలో నకిలీ ధ్రువపత్రాల దందా గుట్టు రట్టయింది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మట్టెవాడ పోలీస్ తో కలిసి రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో ఆన్‌లైన్‌లో నకిలీ సర్టిఫికెట్లను తయారు చేస్తున్న ఓ వ్యక్తిని శనివారం అరెస్టు చేశారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...**

కొంతకాలంగా వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్, వేణురావు కాలనీ ప్రాంతంలో నల్లవెల్లి అమరేందర్ (తండ్రి: రాజేశ్వరరావు, వయస్సు: 35 సం., చిరునామా: నయీం నగర్, హనుమకొండ) అనే వ్యక్తి "హనుమాన్ ఆన్‌లైన్ సెంటర్" పేరుతో ఒక కేంద్రాన్ని నడుపుతున్నాడు. ఇతడు ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను మోసం చేస్తూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ ధ్రువపత్రాలను తయారు చేస్తున్నాడు. ముఖ్యంగా హైదరాబాద్ మున్సిపాలిటీకి చెందిన, వరంగల్ రెవెన్యూ అధికారులకు సంబంధించిన సంతకాలను ఫోర్జరీ చేసి నివాస (రెసిడెన్షియల్), జనన (బర్త్) ధ్రువపత్రాలను సృష్టిస్తున్నాడు. ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులు అవసరమైన ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని, ఏజెంట్లను నియమించుకుని, అధిక డబ్బులు వసూలు చేస్తూ ఈ నకిలీ జనన, నివాస ధ్రువపత్రాలను తయారు చేస్తున్నాడు. అంతేకాకుండా ఆధార్ సెంటర్ల వారితో కుమ్మక్కై వారి సహకారంతో నకిలీ ధ్రువపత్రాల ఆధారంగా ఆధార్ కార్డులను కూడా తయారు చేస్తున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం అందుకున్న వరంగల్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, మట్టెవాడ పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి ముకుమ్మడిగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నల్లవెల్లి అమరేందర్ ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి హైదరాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన ఖాళీ ఫార్మాట్ పేపర్లు, మీ సేవ ఫార్మాట్ పేపర్లు (ముద్రించినవి), ఒక ప్రింటర్, కీబోర్డు, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

**ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి**

ఇలాంటి నకిలీ ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ధ్రువపత్రాలను సంబంధిత ప్రభుత్వ అధికారుల ద్వారా మాత్రమే పొందాలని, లేనిచో నకిలీ ధ్రువపత్రాలు పొందిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అమరేందర్ పై సెక్షన్లు 318(2)(4), 336(2)(3), 337, 340(1),(2) ఆఫ్ BNS కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మట్టెవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపిరెడ్డి తెలిపారు.

## బ్లాక్ మెయిలింగ్ దందా గుట్టు రట్టు

**11 మందిపై కేసు నమోదు, నలుగురి అరెస్ట్**


**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ఆదిలాబాద్, మహా:** తెలంగాణ మహారాష్ట్ర రాష్ట్రాల గుండా కొనసాగే జాతీయ రహదారి 44లో అక్రమంగా తరలించే పశువుల వాహనాల వద్ద బ్లాక్మెయిలింగ్ దందాలకు పాల్పడుతూ రూ.లక్షలు వసూలు చేస్తున్న భారీ కుంభకోణాన్ని జిల్లా పోలీసులు బట్టబయలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం వెల్లడించారు. ఈ కేసులో నేరడిగొండ లో 11 మందిపై కేసు నమోదు చేసి, నలుగురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వీరు ప్రధానంగా పశువుల అక్రమ రవాణాను ఆదిలాబాద్ గుండా రాష్ట్రాల మీదుగా తరలించే వాహనాలను తనిఖీ చేస్తూ వాటి యజమానులు డ్రైవర్ల వద్ద బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేయడం, లేకుంటే వారిపై దాడులు చేస్తూ పోలీసులకు ఫిర్యాదులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ ముఠా సభ్యులలో మహారాష్ట్ర యావత్ మాల్ జిల్లాకు చెందిన కానిస్టేబుల్ సందీప్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తూ పశువుల అక్రమ రవాణాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు చెందిన రోహిత్ షిండే అనే రౌడీషీటర్ కీలకంగా వ్యవహరిస్తూ పశువుల అక్రమ రవాణా చేస్తున్న వారిపై బెదిరింపులకు పాల్పడడం, ఇదివరకే కుమ్మక్కైన అక్రమ రవాణా వారిని అడ్డుకోకుండా మామూళ్లను వసూలు చేశారని పేర్కొన్నారు. వీరికి సహకరించిన నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు చెప్పారు. ముఠా సభ్యుల్లో నేరేడుగొండ కు సంబంధించిన చేతన్ కుమార్, అన్వేష్, ఆదిలాబాద్ పట్టణంలోని మజార్, ఆనంద్ మొత్తం 11 మంది పై నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేకంగా దందాలకు పాల్పడి బెదిరింపులకు పాల్పడిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు ఎవరైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని వారికి తగిన న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్సై ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లో పదవుల జాతర..

- పార్టీ పదవులపై అనేక మంది ఆశావహుల్లో ఆశలు
- జిల్లాలో భర్తీ కానున్న జిల్లా, మండల అధ్యక్ష పోస్టులు
- ఇప్పటికే మండలాల వారీగా అభిప్రాయ సేకరణ పూర్తి
- సామాజిక సమీకరణాలపైనా అధిష్టానం ఫోకస్
- ఈ నెల 15వ తేదీలోగా కేటాయించే ఛాన్స్



**ఆదిలాబాద్, మహా:** అధికార కాంగ్రెస్ పార్టీలో పదవుల భర్తీకి రంగం సిద్ధమవుతోంది. ఏళ్లుగా పార్టీ కోసం శ్రమించిన నాయకులు, కార్యకర్తలకు మంచి రోజులు రానున్నాయి. త్వరలోనే పార్టీలో కీలక పదవులను నాయకులకు కేటాయించాలని అధిష్టానం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఎవరికి పదవి ఇస్తే బాగుంటుందనే అంశంపై జిల్లాల వారీగా స్థానిక నాయకులు, ముఖ్య కార్యకర్తల అభిప్రాయాలు సేకరిస్తున్నారు. తాజాగా పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జీగా నియమితులైన రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఆదిలాబాద్ జిల్లాలో నాయకుల అభిప్రాయాలు తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే జిల్లా స్థాయిలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవులను కూడా భర్తీ చేయాలని ఆ పార్టీ అధిష్టానం యోచిస్తుండగా.. తాజాగా పార్టీ పదవులను సైతం కట్టబెడితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తోంది.

### భర్తీ కానున్న కీలక పదవులు

గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చాలా వరకు పదవులు ఖాళీగా ఉన్నాయి. తాజాగా పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది పూర్తయినప్పటికీ పదవుల భర్తీ లేకపోవడంతో నాయకులు, కార్యకర్తల్లో కొంత నిరాశ కనిపించింది. తాజాగా నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పరమైన పదవులు కూడా భర్తీ చేయాలని నిర్ణయించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువిరుస్తోంది. ప్రస్తుతం జిల్లాలో ఖాళీగా ఉన్న జిల్లా అధ్యక్ష పదవితో పాటు నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున జిల్లా ఉపాధ్యక్ష పదవులు భర్తీ కానున్నాయి. వీటితో పాటు బ్లాక్ కు ఇద్దరి చొప్పున ప్రధాన కార్యదర్శి పదవులు, మండలానికి ఇద్దరి చొప్పున జిల్లా కార్యదర్శులు, ఒక కోశాధికారి, మరొకరికి స్పోక్స్ పర్సన్ పదవులు వరించనున్నాయి. వీటితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మండల అధ్యక్ష, కార్యదర్శి పదవులు కూడా భర్తీ కానున్నాయి. దీంతో ఇన్నాళ్లు ఎలాంటి పదవి లేకుండా కాంగ్రెస్ జెండా మోసి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన అనేక మంది నాయకులు వీటిపై భారీగా ఆశలు పెట్టుకున్నారు.

### సామాజిక సమీకరణాలు పరిగణనలోకి..

సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు సూచనతో ప్రభుత్వం యంత్రాంగం ఇందుకనుగుణమైన చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే 42శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసేందుకు కేబినేట్ తీర్మాణం కూడా చేసింది. ఈ క్రమంలో పార్టీ పదవులు కూడా భర్తీ చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వస్తుందని ఆ పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసే వారికి వివిధ పదవులు పొందిన వారు సహకరించేందుకు అవకాశం ఉండటంతో పాటు మరింత ఉత్సాహంగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారనే ఆ పార్టీ అనుకుంటోంది. ఈ క్రమంలో మునుపటికి భిన్నంగా పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకే పదవులు కట్టబెట్టాలని భావించడంతో కష్టపడి పనిచేస్తున్న ఆ పార్టీ నాయకుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా మండల అధ్యక్ష పదవులకు సామాజిక సమీకరణాలను కూడా పరిగణనలోకి తీసుకొని కేటాయించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ జెండా మోసిన వారికి పదవుల కేటాయింపులో అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆ పార్టీ నాయకులు చెబుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. జిల్లాలో అభిప్రాయ సేకరణ పూర్తి కావడంతో ఈ నెల 15తేదీలోగా పదవులు ప్రకటించే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఎవరికి పదవి వరిస్తుంది.. ఎవరిని ఎంపిక చేస్తారు.. అనేది ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

## సాగునీటి ప్రాజెక్టుల కోసం భూసేకరణను వేగవంతం చెయ్యండి

**టన్నెల్ నిర్మాణాల సలహా కోసం సైన్యంలో పని చేసిన ఇద్దరు నిపుణులు**

**అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన భూసేకరణ ను వేగవంతం చేయాలని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చేయలని ఆయన సూచించారు. శనివారం సచివాలయంలో నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని చట్టపరమైన, పాలనా పరమైన అంశాలను తక్షణమే పరిష్కరించే విదంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇటు భూసేకరణ అటు పునరావాస పనులలో జాప్యం లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాల వారిగా ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన ఆయన నిర్మాణంలో ఎదురౌతున్న ఆటంకాలను అధిగమించెందుకు అధికార యంత్రాంగం పని చేయాలన్నారు. భూసేకరణలో జరుగుతున్న జాప్యంతో అంచనాలపై ప్రభావం చూపుతూ రెట్టింపు అవుతుందన్నారు.

భూసేకరణలో ఎదురవుతున్న ఆటంకాలను అధిగమించేందుకు భూములు కోల్పయే రైతులతో సహృద్భావ చర్చలు జరపలని, నష్టపరిహారం, పునరావాసం వంటి అంశాలపై పారదర్శకంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించినా ప్రజావ్యతిరేకతతో పాటు న్యాయపరమైన చిక్కులు ఏర్పడతాయని, అటువంటి సునిశితమైన అంశాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణాలను ఆయన ప్రస్తావిస్తూ ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పనులను వేగవంతం చేయాలన్నారు. అదే సమయంలో పాలనా పరమైన అంశాలలో ఎటువంటి పోరాబాట్లకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పాలమూరురంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షాకాలంలో సంభవిస్తున్న నీటి ప్రవాహాలతో రాష్ట్రంలోని జలాశయాలలో పెరుగుతున్న నీటి మట్టాలపై మంత్రి ఆరా తీశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు నీటి మట్టాలను గమనించాలన్నారు. రాష్ట్రంలోనీ ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణాలలో టన్నెల్ నిర్మాణాలు కీలకంగా మరాయని, అటువంటి టన్నెల్ నిర్మాణాలలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు గాను తెలంగాణా నీటిపారుదల శాఖలో భారత సైన్యంలో పని చేస్తున్న ఇద్దరు ఇంజినీరింగ్ నిపుణులను చేర్చుకోబోతున్నట్లు ఆయన వెల్లడించారు. భారత సేన మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హార్పల్ సింగ్ నీటిపారుదల శాఖలో గౌరవ సలహాదారుగా, అంతర్జాతీయ స్థాయిలో టన్నెల్ ఇంజినీరింగ్ నిపుణుడిగా ప్రసిద్ధి చెందిన కల్నల్ పరిక్షిత్ మెహ్రా లు నీటిపారుదల శాఖల్లో చేరుటున్నట్లు ఆయన తెలిపారు. భారతదేశంలో అత్యంత క్లిష్టమైన రోహ్తాంగ్, జోజిలా టన్నెల్ నిర్మాణంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు

రాజేంద్రనగర్ లోని వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ను మరింత బలోపేతం చెసే విదంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగునీటి నిర్వహణలో శిక్షణతో పాటు పరిశోధన కు కీలక కేంద్రంగా ఉందని, అటువంటి ఇనిస్టిట్యూట్ కు చెందిన భూమి కబ్జాకు గురైందని తక్షణమే సర్వే జరిపి అక్రమ కబ్జాలను తొలగించాలన్నారు. సకాలంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు ప్రజాధనాన్ని సమర్థవంతంగా సద్వినియోగం చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు.

# రాష్ట్రపతి వద్ద బీసీ బిల్లు

**ఆర్డినెన్స్ తీసుకు రావడం ఎలా సాధ్యం**

**బీసీ ఆర్డినెన్స్ కు గవర్నర్ సంతకంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్**

**మరోసారి బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని వ్యాఖ్య**



**న్యూఢిల్లీ, మహా :** రాష్ట్రపతి వద్ద బీసీ బిల్లు పెండింగ్ లో ఉండగా మరో వైపు ప్రభుత్వం తెచ్చే ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదించే అవకాశం ఉందా? అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. బూసాని వెంకటేశ్వరరావు నివేదికను బహిర్గతం చేయకుండా ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతోందని ప్రశ్నించారు. నివేదిక బహిర్గతం చేసే విషయంలో ప్రభుత్వానికి ఎందుకంత భయం అని అడిగారు. ఢిల్లీలో శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా ప్రభుత్వం బీసీలను రాజకీయ అస్త్రంగా ఉపయోగించుకుని లబ్దిపొందే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్లు అమలు కాకముందే కాంగ్రెస్ సంబరాలు చేస్తుంటే బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. ఆర్డినెన్స్ ను ఓ వైపు ఎమ్మెల్సీ కవిత స్వాగతిస్తుంటే మరో వైపు మిగతా బీఆర్ఎస్ నేతలు ఇది సాధ్యం కాదంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు కాబట్టి నెరవేర్చాలన్నారు. గతంలో బిల్లు ఇచ్చి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ పార్టీ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఆర్డినెన్స్ పేరుతో హడావిడి చేస్తోందన్నారు.

తెలంగాణ మోడల్ ను రోల్ మోడల్ అని కాంగ్రెస్ చెబుతోందంటూ ఇక్కడ జరిగిన సర్వే అంతా తప్పుల తడక అని లక్ష్మణ్ విమర్శించారు. అంటే దేశమంతటా ఇదే రకంగా మోసం చేస్తారా అని ప్రశ్నించారు. బీసీలలో ముస్లింలను చూపిస్తూ స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించి బీసీల హక్కులను కాలరాస్తారా అని నిలదీశారు. ముస్లింలకు బీసీల కోటాలో రిజర్వేషన్లు ఇస్తే అసలు బీసీలు ఎక్కడికి పోవాలన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే డెడికేషన్ కమిటీ సేకరించిన సమాచారం మేరకు కేటగిరిల వారిగానైనా లెక్కలు చెప్పాలన్నారు. న్యాయపరమైన గణాంకాలు బహిర్గతం చేయకుండా ముందుకు వెళ్లడం సరికాదన్నారు. చట్టప్రకారం సాధ్యం కాకపోతే పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారంటూ పార్టీ పరంగా ఇస్తే ఒరిగేదేముందన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ గుర్తులే ఉండవని అలాంటప్పుడు ఏ రకంగా బీసీలకు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి డిక్లరేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీది దగా మోసం అని బీజేపీ బీసీలను ఏకం చేసి కాంగ్రెస్ మోసాన్ని ఎండగడుతామన్నారు.

**రాజకీయాలకు అన్ని కులాలు అవసరం**

రాజకీయం అన్నాక కేవలం బీసీలు మాత్రమే కాదని అన్ని కులాలు అవసరమే అన్నారు. పార్టీ సామాజిక సమీకరణాల్లో భాగంగానే రామచందర్ రావును స్టేట్ ప్రెసిడెంట్ గా అధిష్టానం నిర్ణయించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఏ పార్టీ ప్రకటించని విధంగా మొట్టమొదటి సారి బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు. తనతో పాటు బండారు దత్తాత్రేయ, బండి సంజయ్ బీసీలమేనని, మేం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేయలేదా అని ప్రశ్నించారు. వేముల రోహిత్ ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావుకు ప్రమోషన్ లో భాగంగానే రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ఆరోపణలను లక్ష్మణ్ ఖండించారు.

# సమాచారం ఇవ్వలేం

**సోషల్ మీడియా ఖాతాల బ్లాక్‌పై ఆర్టీఐ ప్రశ్నకు కేంద్రం సమాధానం**

**జాతీయ భద్రతే కారణమని ప్రతిస్పందన..**

**సర్కారు నిషేధ ఉత్తర్వుల ప్రతులు ఇవ్వలేమన్న వైనం**




**ఢిల్లీ, మహా :** కేంద్రంలోని మోడీ సర్కారు భారత్‌లో సోషల్ మీడియాను విపరీతంగా కట్టడి చేస్తున్న విధానం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. కేంద్రానికి వ్యతిరేకంగా వార్తలు, కథనాలు, పోస్టులు ఏవైనా కనబడితే వాటిపై ఆంక్షలకు దిగుతున్నది. ఇటీవల ప్రముఖ వార్త సంస్థ రాయిటర్స్‌పై కూడా ఇదే చర్యకు దిగింది. భారత్‌లో రాయిటర్స్‌కు చెందిన సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేసింది. కేంద్రం చర్యపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. దేశంలోని వార్త సంస్థలు, జర్నలిస్టులను కట్టడి చేస్తూ, వారి సోషల్ మీడియా ఖాతాలతో పాటు పోర్టల్స్‌ను బ్లాక్ చేసే ఆన్‌లైన్ సెన్సార్‌షిప్ చర్యలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి.

కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఉత్తర్వు మేరకు రాయిటర్‌తో పాటు మొత్తం 2,300కు పైగా ఖాతాలను నిషేధించినట్టు ప్రముఖ సామాజిక మాధ్యమ సంస్థ 'ఎక్స్' వివరించింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎనిమిది వేలకు పైగా అకౌంట్లను బ్లాక్ చేసినట్టు ఎక్స్ ఇప్పటికే తెలిపిన విషయం విదితమే. ఇది జరిగిన కొన్ని రోజులకే తాజా పరిణామం చోటు చేసుకోవటం గమనార్హం. బ్లాక్ జాబితాలో ది కాశ్మీరియత్, ఫ్రీ ప్రెస్ కాశ్మీర్, మక్తూబ్ మీడియా, బీబీసీ ఉర్దూ వంటి న్యూస్‌పోర్టల్‌లు, పలువురు జర్నలిస్టులకు చెందిన సోషల్ మీడియా ఖాతాలు ఉన్నాయి.

కేంద్రం జారీ చేసిన నిషేధ ఉత్తర్వుల ప్రతులు అందించాలంటూ సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం కింద దరఖాస్తు దాఖలైంది. న్యూఢిల్లీలోని కామన్వెల్త్ హ్యూమన్ రైట్స్ ఇనిషియేటివ్ డైరెక్టర్ వెంకటేశ్ నాయక్ ఈ ప్రశ్నను సంధించారు. ఎక్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లకు జారీ చేసిన బ్లాకింగ్ ఆర్డర్ల కాపీలను ఇవ్వాలని కోరారు. ఈ ఏడాది మే 12న కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖను ఆయన ఆర్టీఐ ద్వారా అభ్యర్థించారు. అయితే కేంద్రం మాత్రం 'జాతీయ భద్రత'ను కారణంగా చూపిస్తూ సమాచారాన్నివ్వటానికి నిరాకరించింది. ఆర్టీఐ చట్టంలోని జాతీయ భద్రతకు సంబంధించిన సెక్షన్ 8 (1)(ఎ)ను ఉటంకిస్తూ సదరు మంత్రిత్వ శాఖ తన అభ్యర్థనను తిరస్కరించిందని వెంకటేశ్ నాయక్ చెప్పారు. ఐటీ చట్టం, సంబంధిత నిబంధనల కింద తాను కోరిన సమాచారాన్ని గోప్యంగా ఉంచాలన్న విషయాన్ని కూడా ప్రస్తావించిందని ఆయన తెలిపారు.

సెక్షన్ 8(1)(ఎ)లోని ఏడు నిబంధనలలో దేనిని ఆధారంగా చేసుకొని సమాచార నిరాకరించారన్న దానిపై మాత్రం సదరు మంత్రిత్వ శాఖ స్పష్టతనివ్వలేదని వెంకటేశ్ నాయక్ చెప్పారు. సమాచారాన్ని నిరాకరించిన కేంద్రం తీరుపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు సమాచారాన్ని తెలుసుకోవాలన్న పౌరుల ప్రాథమిక హక్కును దెబ్బతీస్తుందని అన్నారు. హేతుబద్ధత కలిగి ఉన్న ఉత్తర్వులను ప్రచురించటానికి ప్రభుత్వం నిరాకరిస్తే.. దానిని తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంటుందని తెలిపారు.

### అప్పుడూ ఇంతే

తమకు వ్యతిరేకంగా కథనాలను ప్రచారం చేసిన మీడియా సంస్థలపై గతంలోనూ మోడీ సర్కారు 'నిషేధ ఉత్తర్వులు' అనే ఆయుధాన్ని వాడింది. రాఫెల్ యుద్ధ విమానాలపై సీఎన్ఎన్ నివేదికను ఉటంకిస్తూ ఆర్టికల్‌ను ప్రచురించారని 'ది వైర్' న్యూస్ పోర్టల్‌ను కేంద్రం బ్లాక్ చేసింది. ఆ ఆర్టికల్‌ను తొలగించిన తర్వాత ది వైర్‌పై నిషేధాన్ని ఎత్తివేసింది. 2021లో రైతుల నిరసనలకు సంబంధించి పోస్టులు చేసిన జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలకు చెందిన దాదాపు 250 అకౌంట్లను బ్లాక్ చేయించింది. ఇక కరోనా విషయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ట్వీట్లను తొలగించాలంటూ మోడీ ప్రభుత్వం 2021లో 'ఎక్స్'కు ఇలాంటి ఆదేశాలే ఇచ్చింది.

## వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతదేహం మార్పిడి కేసులో బిగ్ ట్విస్ట్

**పచ్చబొట్టుతో అసలు గుట్టు.. ఆగిన అంత్యక్రియలు**

**చచ్చిన మనిషి బతికొచ్చాడు.. పోలీసుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు**

**వరంగల్, మహా:** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతదేహాలు మారిన సంగతి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇప్పుడు ఇందులో కూడా మరో ట్విస్ట్ అందర్నీ షాక్‌కి గురి చేసింది. ఇక్కడ సిబ్బంది, పోలీసుల తీవ్ర నిర్లక్ష్యం వెలుగు చూసింది. బాధితుడి చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా కుటుంబ సభ్యులు అసలు విషయం గుర్తించారు. వరంగల్ జిల్లా మైలారం గ్రామానికి చెందిన గోక కుమారస్వామి ముంబైలో ఉండే వాడు. అక్కడే రమ పరిచయమైంది. ఇద్దరూ వివాహం చేసుకున్నారు. తర్వాత విడిపోయారు. ఇరవై ఏళ్లుగా వాళ్లిద్దరు వేర్వేరుగానే ఉంటున్నారు. కుమారస్వామి మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉంటూ భవన నిర్మాణ పనులకు వెళ్తున్నాడు. మూడు రోజుల క్రితం తొర్రూరులోని బజాజ్ షోరూం వద్ద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. అతన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న పోలీసులు అతన్ని ఆసుపత్రికి తరలించారు. ఎంజీఎంకు తరలించారు. వివరాలు సేకరిస్తే అతని పేరు కుమారస్వామిగా తేలింది. ప్రమాదంలో గాయపడ్డాడని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని కుటుంబ సభ్యులకు చెప్పారు. వారు వచ్చేలోపు చికిత్స పొందుతున్న వ్యక్తి చనిపోయాడు. వెంటనే ఆ డెడ్‌బాడీని మార్చురీకి తరిలించారు. కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత పోస్టుమార్టం పూర్తి చేసి వారికి డెడ్‌బాడీని అప్పగించారు. కుటుంబ పెద్ద చనిపోయాడన్న బాధతో వారంతా డెడ్‌బాడీని ఊరు తీసుకెళ్లారు. అక్కడ అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు. అప్పుడు డెడ్‌బాడీని చూసి ఆశ్చర్యపోయారు.

**పచ్చబొట్టుతో..**

ఆ డెడ్‌బాడీ కుమార స్వామిది కాదని గ్రహించారు. చేతిపై పచ్చబొట్టు చూస్తే లేదు. కుమారస్వామికి శ్రీ పేరుతో పచ్చబొట్టు ఉంటుందని కుటుంబ సభ్యులు చెప్పారు. అది కూడా లేకపోవడంతో డెడ్‌బాడీ మారిపోయిందని ఎంజీఎం ఆసుపత్రి సిబ్బందికి కబురు పెట్టారు. వెంటనే ఆడెడ్‌బాడీని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చీకటి పడటంతో తర్వాత రోజు డెడ్‌బాడీ గురించి చూద్దామని సిబ్బంది చెప్పారు. ఇంతలో అక్కడే మరో ఘటన జరిగింది. ఐడీ వార్డులో బతికే ఉన్నాడని తెలిసింది. దీంతో విషయాన్ని పోలీసులకు అందరికీ తెలియజేశారు. తమ ఇంటి పెద్ద చనిపోయాడని కొన్ని గంటల పాటు తీవ్ర ఆందోళనకు గురైన ఆ కుటుంబం తర్వాత ఊపిరి పీల్చుకుంది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం

# ల్యాండింగ్ గేర్ సమస్యా ?

**రెండు ఇంజన్లు ఫెయిల్ అవడం వల్లేనా ?**

**ఏఏఐబీ ప్రాథమిక నివేదిక**

**ఇంటర్నెట్ డెస్క్, మహా :** అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దుర్ఘటన జరిగిన నెల రోజుల తర్వాత ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. కేవలం సాంకేతిక వైఫల్యాలను మాత్రమే కాకుండా కాక్‌పిట్ లో చోటుచేసుకున్న గందరగోళం, పైలట్ల నిస్సహాయతను కూడా ఈ నివేదిక తెలియజేసింది. ఈ నివేదికలోని మరో ముఖ్యమైన విషయం.. విమానం ల్యాండింగ్ గేర్ లివర్ 'డౌన్' పొజిషన్‌లో ఉన్నట్టు చూపిస్తున్న ఫొటో ఒకటి బయటపడింది. ఈ ఫొటో చాలా మంది నిపుణులలో అనుమానాలను రేకెత్తిస్తోంది. ల్యాండింగ్ గేర్ లివర్ అనేది విమానం కాక్‌పిట్ లో కీలకమైన నియంత్రణ యంత్రాంగం. ఇది విమానం ల్యాండింగ్ గేర్ వ్యవస్థను నిర్వహిస్తుంది. ఈ ల్యాండింగ్ గేర్ వ్యవస్థలో చక్రాలు, స్ట్రట్‌లు, విమానం టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో విమానానికి మద్దతుగా నిలిచే ఇతర భాగాలు ఉంటాయి. విమానం రన్ వేపై ఉన్నప్పుడు ల్యాండింగ్ లేదా టేకాఫ్ సమయంలో చక్రాల నుంచి విమానానికి అవసరమైన మద్ధతు కోసం ఆ ల్యాండింగ్ గేర్ లివర్ కాన్ఫిగరేట్ అవుతుంది. ల్యాండింగ్ గేర్ లివర్ డౌన్‌లో ఉందంటే.. ల్యాండింగ్ గేర్ విమాన స్థితికి అనుగుణంగా వ్యవస్థలను నియంత్రిస్తోందని, లాక్ అయి ఉందని అర్థం. సాధారణంగా విమానం గాల్లోకి లేచిన వెంటనే పైలట్లు ల్యాండింగ్ గేర్‌ను వెనక్కి తీసుకుంటారు. అలా చేయడం వల్ల విమానం ఏరోడైనమిక్ డ్రాగ్ తగ్గి ఎక్కువ ఇంధనం ఖర్చు కాకుండా ఉంటుంది. టేకాఫ్ తర్వాత కూడా ల్యాండింగ్ గేర్ లివర్ డౌన్‌లో ఉందంటే.. అది సాంకేతిక సమస్య అయినా కావచ్చు లేదా పైలెట్ లివర్‌ను మార్చడం మర్చిపోయి అయినా ఉండవచ్చు. అనవసరంగా గేర్‌ను డౌన్‌లో ఉంచడం వల్ల విమానం వేగానికి ఆటంకం కలుగుతుంది, ఫ్యూయల్ ఎక్కువ ఖర్చవుతుంది. అహ్మదాబాద్ విమాన ప్రమాద సమయంలో ల్యాండింగ్ గేర్ లివర్ డౌన్‌లోనే ఉందని చెబుతున్నారు. ఇది పైలెట్ మర్చిపోవడం వల్ల జరిగిందా లేదా సాంకేతిక సమస్య కారణం అయి ఉంటుందా అని నిపుణులు పరిశోధిస్తున్నారు. విమానం టేకాఫ్ అయిన తర్వాత విమానం రెండు ఇంజిన్లు ఒకేసారి శక్తిని కోల్పవడంలో ల్యాండింగ్ గేర్ పాత్ర ఏమైనా ఉందా అనే దిశగా దర్యాప్తు చేస్తున్నారు.

## బీమా డబ్బుల కోసం అత్తను హత్య చేయించిన అల్లుడు

**సిద్దిపేట జిల్లా తొగుట మండలంలో ఘటన..**

**సీసీ ఫుటేజీ ఆధారంగా డ్రైవర్ గుర్తింపు**

**సిద్ధిపేట, మహా :** సిద్ధిపేట జిల్లా తొగుట మండలం పెద్దమాన్‌సాన్‌పల్లి శివారులో ఇటీవల జరిగిన కారు ప్రమాదం కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో 60 ఏళ్ల రామవ్వ మృతి చెందగా, ఇది ప్రమాదం కాదని, హత్య అని పోలీసుల విచారణలో తేలింది. రూ. 60 లక్షల ప్రమాద బీమా కోసం అల్లుడే సుపారీ ఇచ్చి హత్య చేయించినట్లు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దమాన్‌సాన్‌పల్లి శివారులో ఈ నెల 7న కారు ఢీకొని రామవ్వ మృతి చెందింది. ఆమె అల్లుడు వెంకటేశ్ ప్రమాదం జరిగిందని ఫిర్యాదు చేశాడు. కేసును విచారించిన పోలీసులు, ప్రమాద బీమా కోసం అల్లుడు ఈ హత్య చేయించినట్లు నిర్ధారించారు. వెంకటేశ్ గతంలో అత్తగారిపై పలు రకాల బీమా పాలసీలు తీసుకున్నాడు. ఈ క్రమంలో బీమా డబ్బుల కోసం ఆమెను కారుతో ఢీకొట్టి చంపేందుకు కరుణాకర్ అనే వ్యక్తితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. తాను చెప్పినట్లు చేస్తే బీమా సొమ్ములో సగం ఇస్తానని అతనికి చెప్పాడు. ఆ తరువాత, పొలం పనుల నిమిత్తమని చెప్పి వెంకటేశ్ అత్తగారిని ఊరికి తీసుకువచ్చాడు. పథకం ప్రకారం ఈ నెల 7న రాత్రి పొలం నుంచి ఆమెను ఒంటరిగా ఇంటికి పంపించాడు. నడుచుకుంటూ వెళుతున్న ఆమెను కరుణాకర్ కారుతో ఢీకొట్టాడు. వెంకటేశ్, కరుణాకర్‌కు ఒక అద్దె కారును సమకూర్చాడు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా డ్రైవర్‌ను గుర్తించగా, కరుణాకర్ విచారణలో నేరం అంగీకరించాడు.

# బౌద్ధ ఆరామంపై వైమానిక దాడి.. 23 మంది మృతి



**నేపిడా:** మయన్మార్‌లోని లిన్ టా లు గ్రామంలోని ఒక బౌద్ధ ఆరామంపై మయన్మార్ సైన్యం వైమానిక దాడులకు తెగబడింది. ఈ ఘటనలో నలుగురు పిల్లలతో సహా 23 మంది పౌరులు మరణించారు. లిన్ టా లు గ్రామం దేశంలోని రెండవ అతిపెద్ద నగరమైన మండలేకు వాయువ్యంగా 35 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ దాడి తెల్లవారుజామున జరిగినట్లు అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ)వెల్లడించింది. ఈ ఘటనలో మొత్తం 23 మంది మరణించగా, దాదాపు 30 మంది గాయపడ్డారని ఏపీ తెలిపింది. గాయపడినవారిలో పది మంది పరిస్థితి విషమంగా ఉందని పేర్కొంది. కాగా స్వతంత్ర వార్తా సంస్థ డెమోక్రటిక్ వాయిస్ ఆఫ్ బర్మా ఈ ఘటనలో 30 వరకు మరణించి ఉండవచ్చని పేర్కొంది. మయన్మార్ సైన్యం ఈ ఘటనపై ఇంకా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. జుంటా వ్యతిరేక ఘటనలకు కీలకంగా నిలిచిన సాగింగ్ ప్రాంతంలో సైనిక చర్యలు ముమ్మరమవుతున్నాయి. సైన్యం ఇటీవల ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున దాడులను ప్రారంభించింది. స్థానిక తిరుగుబాటు గ్రూపుల నుండి ఈ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ట్యాంకులు, యుద్ధ విమానాలను సైన్యం ఈ ప్రాంతంలో మోహరించింది. రాబోయే ఎన్నికలకు ముందు తన బలాన్ని ప్రదర్శించడానికే జుంటా ఇదంతా చేస్తోందనే ఆరోపణలున్నాయి. మయన్మార్‌లో సైనిక పాలనను జుంటా అని పిలుస్తారు. 2021 ఫిబ్రవరిలో ఆంగ్ సాన్ సూకీ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని గద్దె దించడం ద్వారా మయన్మార్ సైన్యం అధికారాన్ని చేపట్టింది. అప్పటి నుండి దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య మద్దతుదారులు, సైన్యం మధ్య వివాదం తీవ్రమైంది. ముఖ్యంగా సాగింగ్‌లో సైనిక నియంత్రణకు వ్యతిరేకంగా పౌరులు, స్థానిక మిలీషియా గ్రూపులు పోరాటాలు సాగిస్తున్నాయి.

# భవిష్యత్తులో కొదవలేని బిజినెస్ ఇదే..



భారతదేశం కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీని పెంచుతోంది. ఈవీలో ప్రధానపాత్ర పోషించేది బ్యాటరీలే. వీటిలో లిథియం బ్యాటరీలను ఎక్కువగా వాడుతున్నారు. భవిష్యత్తులో వీటి సామర్థ్యం తగ్గాక తిరిగి రీసైక్లింగ్ చేసే వ్యవస్థను రూపొందించాలి. ప్రస్తుత రీసైక్లింగ్ మౌలిక సదుపాయాలు భవిష్యత్ డిమాండ్‌లను తీర్చలేవని నిపుణులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా స్థిరమైన వ్యవస్థను ఏర్పరచాలని సూచిస్తున్నారు. ఈమేరకు ప్రభుత్వం మరిన్ని స్టార్టప్‌లను ప్రోత్సహించాలని చెబుతున్నారు. కార్లలో ఉపయోగించే లిథియం అయాన్ బ్యాటరీలు సగటున 78 సంవత్సరాలు పనిచేస్తాయి. కస్టమర్ల వినియోగాన్ని బట్టి ఒక దశాబ్దం వరకు మన్నిక రావొచ్చు. అన్ని రకాల లిథియం అయాన్ బ్యాటరీల్లో లిథియం ఫెర్రో ఫాస్ఫేట్, నికెల్ మాంగనీస్ కోబాల్ట్ ఆక్సైడ్ (ఎన్ఎంసీ), లిథియం నికెల్ కోబాల్ట్ అల్యూమినియం ఆక్సైడ్(ఎన్‌సీఏ)లను విరివిగా వాడుతారు. భారత్‌లో ఈవీలు వేగంగా విస్తరిస్తున్నాయి. దాంతో ఈ దాతువుల వినియోగం సైతం పెరుగుతోంది.

**ప్రధాన సమస్యలివే..**

ఈ బ్యాటరీల తయారీలో రెండు ప్రధాన సమస్యలున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకటి.. బ్యాటరీల్లో వాడే రసాయన దాతువులను సంగ్రహించడం. రెండు.. ఈ బ్యాటరీలను వాడిన తర్వాత ఆయా దాతువులను భూమిలో వేస్తే కలిగే ప్రమాదాలను నివారించడం. ఈ సమస్యలకు 'రిసైక్లింగ్' పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం రీసైక్లింగ్ పద్ధతుల్లో హైడ్రోమెటలర్జీ, పైరోమెటలర్జీ, డైరెక్ట్ రీసైక్లింగ్, ఇంటిగ్రేటెడ్ కార్బోథర్మల్ రిడక్షన్ వంటి మెకానికల్ ప్రక్రియలు అనుసరిస్తున్నారు. ఈ పద్ధతుల్లో బ్యాటరీలను కంప్రెస్ చేయడం, ముక్కలు చేయడం, ప్రత్యేక ద్రావకాలు లేదా వేడితో కరిగించి విలువైన పదార్థాలను వెలికితీస్తారు. ఈ ప్రక్రియ నంతటిని 'బ్లాక్ మాస్' అని పిలుస్తారు. భారత్‌లో పైరోమెటలర్జీ(అధిక ఉష్ణోగ్రతల వద్ద బ్యాటరీలను కరిగించడం)తో పోలిస్తే తక్కువ ఉద్గారాలతో కూడిన హైడ్రోమెటలర్జికల్(ప్రత్యేక ద్రావణాలతో కరిగించడం) ప్రక్రియను ఎక్కువగా వాడుతున్నారు. ఇందులో దాదాపు 95 శాతం యానోడ్, కేథోడ్‌లను సంగ్రహిస్తున్నారు. దేశీయంగా 80% హైడ్రోమెటలర్జీ ప్రక్రియనే వాడుతున్నారు.

**స్టార్టప్‌లు అందిపుచ్చుకోవాల్సిందే..**

అభివృద్ధి చెందుతున్న ఈవీ రంగంలో రి మరిన్ని స్టార్టప్‌లకు అవకాశం ఉంది. ఈవీ తయారీ వైపే కాకుండా బ్యాటరీ రీసైక్లింగ్ విభాగంలోనూ కంపెనీలు పుట్టుకొచ్చే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో రాబోయే ఈ ట్రెండ్‌ను స్టార్టప్‌లు అందిపుచ్చుకోవాలని చెబుతున్నారు. ఈవీ రంగంలో పెట్టుబడి పెట్టే వెంచర్ కాపిటలిస్ట్‌లు ఈ విభాగాన్ని కూడా గమనించాలని సూచిస్తున్నారు.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏం చేసింది.. ఆర్బీఐ చర్యలెందుకు?




దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) చర్యలు చేపట్టింది. రూ .4.88 లక్షలు జరిమానా విధించినట్లు ప్రకటించింది. తన క్లయింట్‌కు టర్మ్ లోన్ మంజూరు చేసేటప్పుడు 'మాస్టర్ డైరెక్షన్ ఫారిన్ ఇన్వెస్ట్మెంట్ ఇన్ ఇండియా' నిబంధనలను విస్మరించిందని, అందుకు గానూ విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) సెక్షన్ 11 (3) నిబంధనల ప్రకారం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌పై జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. నిబంధనల ఉల్లంఘనలపై నిఆర్బీఐ షోకాజ్ నోటీసు జారీ చేయగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చిందని, మౌఖిక సమర్పణలు కూడా చేసిందని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. కేసు వాస్తవాలు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పందనను పరిగణనలోకి తీసుకుని జరిమానా విధించాలని ఆర్బీఐ నిర్ణయించింది.


**శ్రీరామ్ ఫైనాన్స్‌కూ జరిమానా**

డిజిటల్ లెండింగ్ సంబంధిత నిబంధనలను పాటించనందుకు బ్యాంకింగేతర ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎన్‌బీఎఫ్‌సీ) అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌పైనా రిజర్వ్ బ్యాంక్ జరిమానా విధించింది. ఆర్బీఐ జారీ చేసిన "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (డిజిటల్ లెండింగ్) ఆదేశాలు, 2025" లోని కొన్ని నిబంధనలను పాటించనందుకు ఆర్బీఐ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌పై రూ .2.70 లక్షల జరిమానా విధించింది. 2024 మార్చి 31 నాటికి శ్రీరామ్ ఫైనాన్స్ ఆర్థిక పరిస్థితికి సంబంధించి ఆర్బీఐ చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఆర్బీఐ ఆదేశాలను పాటించకపోవడం, సంబంధిత ఉత్తరప్రత్యుత్తరాల ఆధారంగా, ఆ ఆదేశాలను పాటించడంలో విఫలమైనందుకు జరిమానా ఎందుకు విధించకూడదో కారణం చూపాలని కంపెనీకి నోటీసులు జారీ చేసినట్లు బ్యాంక్ తెలిపింది. రుణగ్రహీతలు నేరుగా రుణ చెల్లింపులను కంపెనీ ఖాతాలో జమ చేయడానికి బదులుగా థర్డ్ పార్టీ ఖాతా ద్వారా రుణ చెల్లింపులను కంపెనీ మళ్లించిందని ఆర్బీఐ తన తనిఖీలో గుర్తించింది. దీంతో శ్రీరామ్ ఫైనాన్స్‌కు జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

# హైదరాబాద్‌లో ఉత్తరప్రదేశ్ రోడ్‌షో

పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షించడానికి ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న 'ఉత్తర ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో' (యూపీఐటీఎస్) 2025 కోసం హైదరాబాద్‌లో తాజాగా రోడ్ షో నిర్వహించింది. ఈ మెగా ఈవెంట్‌పై అవగాహన, ఆకర్షణ పెంచడానికి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్‌లో రోడ్ షో చేపట్టింది. తొలుత ఢిల్లీతో మొదలు పెట్టిన ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తర్వాత హైదరాబాద్‌లో ఈ రోడ్ షో నిర్వహించింది. నగరంలో జరిగిన కార్యక్రమంలో 150 మందికి పైగా పారిశ్రామిక దిగ్గజాలు, ఎగుమతిదారులు, సోర్సింగ్ కన్సల్టెంట్లు, వాణిజ్య సంస్థలు పాల్గొన్నాయి. గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్ పో సెంటర్ అండ్ మార్ట్ లో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు జరగనున్న యూపీఐటీఎస్ 2025కు ఊపును పెంచడమే లక్ష్యంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

# పట్టి పీడించే డార్క్ ప్యాటర్న్స్



భారతదేశంలోని పలు ఫైనాన్షియల్ సర్వీసెస్ యాప్స్‌ను 'డార్క్ ప్యాటర్న్స్'గా అభివర్ణిస్తూ జెరోధా సహ వ్యవస్థాపకుడు, కంపెనీ సీఈఓ నితిన్ కామత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కంపెనీలు ఎక్కువ డబ్బు సంపాదించడానికి, తమ ప్రయోజనాలే ముఖ్యంగా నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజలను ఆర్థిక ఇబ్బందుల్లో నెట్టివేసేందుకు కొన్ని ట్రిక్స్ అనుసరిస్తున్నాయని కామత్ చెప్పారు. కామత్ తన ఎక్స్‌లో తెలిపిన వివరాల ప్రకారం.. 'ఆర్థిక సేవల వ్యాపారాన్ని నిర్మించడంలో ప్రోత్సాహకాలు కీలకంగా మారుతాయి. అయితే ఇవి కస్టమర్ కోసం కాకుండా వ్యాపారానికి మంచి చేసేలా వక్రీకరించబడి ఉంటాయి. తాత్కాలికంగా వినియోగదారులకే పెద్దపీట వేసినట్లు ఉన్నా, నిలకడగా కస్టమర్లకు మొదటి స్థానం కల్పించడం చాలా కష్టం. ఇది కాసినో గేమ్ వంటిది. స్పష్టమైన ఫీచర్లు, స్థిరమైన నోటిఫికేషన్లు, వివరాలు లేకుండా ప్రమాదకరమైన ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తాయి. చాలా ఫైనాన్షియల్ యాప్స్ డిజైనింగ్ ప్రజలు క్రమంగా ఎక్కువ ఖర్చు చేయడానికి, అజాగ్రత్తగా పెట్టుబడి పెట్టడానికి, నిత్యం అదే యాప్‌కు బానిస అయ్యేలా రూపొందించబడ్డాయి. ఈ డార్క్ ప్యాటర్న్స్ యాప్స్, వెబ్‌సైట్‌లో ఉపయోగించే డిజైన్ ట్రిక్స్' అని చెప్పారు.

## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# బేకారు కాదు.. కారే..

డౌట్ అక్కర్లేదు. ఇది కారే. కాకపోతే.. ప్రపంచంలోనే అత్యంత సన్నటి (స్లిమ్) కారు. ట్రాఫిక్ జామ్‌ల ఫికర్ లేదు. పార్కింగ్ సమస్య లేనే లేదు. ఈ అల్ట్రా స్లిమ్ ఫియట్ పాండా ఎలక్ట్రిక్ కారును ఇటలీలో ఆవిష్కరించారు. డ్రైవర్ కాకుండా.. ఇంకొకరు వెనుక సీట్లో కూర్చొని ప్రయాణించవచ్చు. 50 సెంటీమీటర్ల వెడల్పు మాత్రమే ఉన్న ఈ కారును ఇటలీకి చెందిన మెకానిక్ ఆండ్రియా పాత ఫియట్ కారు భాగాలను ఉప యోగించి రూపొందించాడు. 145 సెంటీమీటర్ల ఎత్తు, 340 సెంటీమీటర్ల పొడవున్న ఈ కారు బరువు 264 కిలోలు. దీన్ని చూసినోళ్లంతా గట్టిగా గాలి వస్తే పడిపోతుందేమో అని అనుమా నం చేయగా.. అటూ ఇటూ ఊగుతుంది గానీ.. పడిపోదు అని దీన్ని తయారుచేసిన ఆండ్రియా చెప్పాడు. దాన్ని నిరూపించడానికి అక్కడ నడిపి చూపాడు. ఇది స్లిమ్ కారు.. దానికి తగ్గట్లు ఇందులో సన్నగా ఉన్నవాళ్లే పడతారు. ప్రపంచంలోనే అత్యంత సన్నటి కారుగా దీని పేరు ను త్వరలో గిన్నిస్ బుక్‌లోకి ఎక్కించనున్నట్లు ఆండ్రియా తెలిపాడు.

# టైమ్ టాప్-100 డిజిటల్ క్రియేటర్ల జాబితాలో ప్రజక్తా కోలికి చోటు

## మరో నలుగురు భారతీయ అమెరికన్లకు స్థానం

లండన్: ప్రతిష్ఠాత్మక టైమ్ 100 క్రియేటర్స్ జాబితాలో ఒక భారతీయురాలితోపాటు భారత సంతతికి చెందిన నలుగురు కంటెంట్ రైటర్లు చోటు దక్కించుకున్నారు. యూ ట్యూబర్, నటి అయిన ప్రజక్తా కోలి(32)కి భారత్ నుంచి చోటు దక్కడం విశేషం. భారతీయ అమెరికన్లు ధర్ మాన్, మిచెల్ ఖరె, సమీర్ చౌదరి, జే షెట్టి కూడా ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంస్కృతి, చర్చలు, సంఘాలను ప్రభావితం చేసే అత్యంత ప్రభావశీలురైన డిజిటల్ సృష్టికర్తలను టైమ్ ఎంపిక చేసింది. మొట్టమొదటి సారిగా రూపొందించిన ఈ జాబితాలో టైటాన్స్, ఎంటర్‌టెయినర్స్, లీడర్స్, ఫెనొమ్స్, కేటలిస్ట్స్ అనే ఐదు కేటగిరీల్లో 15 దేశాలకు చెందిన వారున్నారు. టైటాన్స్ విభాగంలో భారత సంతతికి చెందిన ధర్ మాన్(41) సామాజిక, మానవీయ విలువలను కథల మాదిరిగా బోధిస్తూ యూట్యూబ్ షార్ట్ వీడియోలను రూపొందించడంలో పేరు తెచ్చుకున్నారు. ఈయన చానెల్‌కు 2.50కోట్ల మంది సబ్ స్క్రైబర్లున్నారు. నికెలోడియన్ కిడ్స్ చాయిస్ అవార్డులకు రెండుసార్లు నామినేట్ అయ్యారని టైమ్ మేగజీన్ తెలిపింది. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా నుంచి ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్‌ల్లో డిగ్రీలు సంపాదించారు. లీడర్స్ కేటగిరీలో భారతీయ అమెరికన్ యూట్యూబర్ మిచెల్ ఖరె స్థానం సంపాదించుకున్నారు. తన యూట్యూబ్ చానెల్‌లో 'ఛాలెంజ్ యాక్సెప్టెడ్'సిరీస్‌తో బాగా పేరు తెచ్చుకున్నారు. ఈ చానెల్‌కు 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్లున్నారు. 1992లో లూసియానాలో జన్మించిన ఖరె..డార్ట్‌మౌత్ కాలేజీ నుంచి డిజిటల్ ఆర్ట్స్ అండ్ మీడియా టెక్నాలజీలో డిగ్రీ చేశారు. టైమ్ మేగజీన్ జాబితాలో లీడర్స్ కేటగిరీలో ఎంపికైన జె షెట్టి(37) బ్రిటన్‌కు చెందిన భారత సంతతి రచయిత, పాడ్‌కాస్టర్. కొంతకాలం హిందూ సన్యాసిగా గడిపారు. ప్రపంచవ్యాప్తంగా అనుచరులున్నారు. టిక్‌టాక్, ఇన్‌స్టాలో 2.2 కోట్ల ఫాలోయర్లు, యూట్యూబ్ చానెల్‌కు 90 లక్షల మంది సబ్‌స్క్రైబర్లున్నారు. ఇతడి తల్లిదండ్రులు భారత్ నుంచి వెళ్లి లండన్‌లో స్థిరపడ్డారు. టాప్ 100 జాబితాలో మరో భారతీయ అమెరికన్ సమీర్ చౌదరి పేరూ ఉంది. ఇతని యూట్యూబ్ చానెల్ 'కొలిన్ అండ్ సమీర్'కు 16 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ చానెల్ సహనిర్వాహకుడు కొలిన్ రొజెన్ బ్లమ్‌కూ ఈ జాబితాలో చోటు దక్కింది. కాలిఫోర్నియాలోని శాంటామోనికాలో 1989లో జన్మించిన సమీర్ యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో ఫిల్మ్ అండ్ డిజిటల్ మీడియాలో విద్యనభ్యసించారు.



### ప్రజక్తా కోలి ఎవరంటే..?

మహారాష్ట్రకు చెందిన ప్రజక్తా కోలి నటి, యూట్యూబర్. మోస్ట్‌లీసేన్ అనే యూట్యూబ్ చానెల్ నిర్వహిస్తున్నారు. రోజువారీ జీవితంపై హాస్యం పుట్టించేలా ఉండే ఈమె చానెల్‌కు 70 లక్షల మంది, ఇన్‌స్టాలో 80 లక్షల మంది ఫాలోయర్లు ఉన్నారు. నెట్‌ఫ్లిక్స్‌లో మిస్‌మ్యాచ్డ్ అనే సిరీస్‌తోపాటు, జుగ్‌జుగ్ జీయే అనే సినిమాలోనూ నటించారు. పలు పుస్తకాలు రాశారు.

# ట్రంప్‌కు మరో షాక్.. ఎఫ్‌బీఐకి రాజీనామా యోచనలో కాష్ పటేల్!

వాషింగ్టన్: భారత సంతతికి చెందిన కాష్ పటేల్(కశ్యప్ ప్రమోద్ పటేల్) ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ డైరెక్టర్ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నారు. ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్ డాన్ బోంగినో రాజీనామా చేస్తారనే ఊహాగానాల నడుమ.. కాష్ ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. డాన్ రాజీనామా చేసిన వెంటనే తన పదవి నుంచి వైదొలగాలని కాష్ భావిస్తున్నారని స్థానిక మీడియా కథనాలు ఇస్తోంది. ఎప్‌స్టీన్ ఫైల్స్(EPSTEIN FILES) అనేది అమెరికాలో సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కీలక పత్రాల వ్యవహారం. ఈ ఫైల్స్‌లో ఎప్‌స్టీన్ కాంటాక్ట్ లిస్ట్, ఫ్లైట్ లాగ్‌లు, అతనికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయి. అయితే ఈ కేసులో ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు ఉన్నారని ఆరోపణలూ ఉన్నాయి.

**ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్ డాన్ బోంగినో**

ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారాన్ని అమెరికా న్యాయ విభాగం.. ఎఫ్‌బీఐ కలిపి విచారిస్తోంది. అయితే ఈ కేసును అటార్నీ జనరల్ పామ్ బాండీకు అప్పగించినప్పటి నుంచి ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్ డాన్ బోంగినో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆయన సెలవులపై వెళ్లారు. అయితే ఆమె ఉండగా తాను తిరిగి విధుల్లోకి రాలేనని బోంగినో ఎఫ్ఐబీకి స్పష్టం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ తరుణంలోనే కాష్ పటేల్ ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బోంగినో గనుక రాజీనామా చేస్తే.. కాష్ తాను పదవి నుంచి వైదొలగాలని భావిస్తున్నారని అక్కడి మీడియా కథనాలు ఇచ్చింది.

**పామ్ బాండీ**

"ఈ దర్యాప్తులో పామ్ బాండీ ఉండాలని కాష్ పటేల్ కూడా కోరుకోవడం లేదు. బాండీ మరికొన్ని పత్రాలను విడుదల చేయకపోవడంపైనా ఎఫ్‌బీఐ వర్గాల్లో తీవ్ర అసహనం నెలకొంది. అందుకే బోంగినో గనుక వీడితే ఆయన కూడా ఎఫ్‌బీఐని వీడే అవకాశం ఉంది" అని ఓ ప్రముఖ జర్నలిస్టు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఎఫ్‌బీఐకి, డీవోజే(డిపార్ట్‌మెంట ఆఫ్ జస్టిస్)కు నడుమ పొసగట్లేదన్న విషయాన్ని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్, ట్రంప్ అనుచరురాలు లారా లూమర్ సైతం ధృవీకరించడం గమనార్హం. పారదర్శకత లోపించిందనేది ప్రధాన ఆరోపణతో ఎఫ్‌బీఐ వర్గాలు బాండీ తీరుపట్ల అసంతృప్తిగా ఉన్నాయంటూ లూమర్ తెలిపారు. ఈ క్రమంలో బాండీని.. బ్లోండీ అంటూ ఆమె ఎద్దేవా చేయడం గమనార్హం. ప్రముఖ ఇన్వెస్టర్ అయిన ఎప్‌స్టీన్ లైంగిక వేధింపుల ఆరోపణలతో మీటూ ఉద్యమ సమయంలో అరెస్ట్ అయ్యాడు. ఆపై 2019లో జైల్లో అనుమానాస్పద స్థితిలో మరణించగా.. ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు ప్రకటించారు. అయితే ఈ ఫైల్స్ ఇప్పటిదాకా బయటకు రాకపోవడంతో అమెరికా రాజకీయాల్లో, మీడియాలో పెద్ద చర్చ నడుస్తోంది. అయితే.. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో.. ప్రముఖుల పేర్లు ఉన్నాయని, వాటిని త్వరలోనే బయట పెడతామని ఫిబ్రవరిలో ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పామ్ బాండీ ప్రకటించారు. అయితే తాజాగా డీవోజేఎఫ్‌బీఐ సంయుక్తంగా విడుదల చేసిన మెమోలో.. ఎలాంటి ఆధారాల్లేవని, కేసును ముగించినట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో బాండీ మాటమార్చి.. తన గత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఒకవైపు ఎలాన్ మస్క్ సైతం ఈ వ్యవహారంపై ట్రంప్ ప్రభుత్వానికి చురకలంటిస్తున్నారు. మరోవైపు ట్రంప్ ఈ వ్యవహారంపై తనకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి దాకా ఎఫ్‌బీఐ వర్సెస్ జ్యూడీషియల్ డిపార్టమెంట్ వ్యవహారంపై వైట్‌హౌజ్ ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఇంకోవైపు మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్(MAGA) ఉద్యమకారులు సైతం ఈ పరిణామాలపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. కశ్యప్ పూర్వీకులు భారత్‌లోని గుజరాత్ నుంచి వలస వెళ్లారు. అతడి తల్లిదండ్రులు తూర్పు ఆఫ్రికాలో పెరిగారు. ఉగాండా నుంచి అమెరికాకు వలస వచ్చారు. 1980లో న్యూయార్క్‌లో కశ్యప్ జన్మించారు. యూనివర్శిటీ ఆఫ్ రిచ్‌మాండ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి యూనివర్సిటీ ఆఫ్ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తి చేశారు. అనంతరం మియామీ కోర్టుల్లో లాయర్‌గా వివిధ హోదాల్లో సేవలందించారు. ఆ సమయంలోనే ట్రంప్‌కు ఆయన దగ్గరయ్యారు. ఫిబ్రవరి 22వ తేదీన ఎఫ్‌బీఐ 9వ డైరెక్టర్‌గా కాష్ పటేల్ బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో పామ్ బాండీ కాష్‌తో ప్రమాణం చేయించగా.. భగవద్గీత మీద చేయి ఉంచి ఆయన బాధ్యతలు చేపట్టారు.





## 50 సెకన్ల ప్రకటన.. అదిరిపోయే రేంజ్‌లో
# నయనతార రెమ్యునరేషన్

దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలన్నది పాత సామెతే అయినా ఎవరైనా ఎప్పుడూ అమలు పరచేదే. ఇందుకు సంచలన తార నయనతార అతీతం కాదు. ఈమె చాలా కష్టపడి కిందిస్థాయి నుంచి పైకి వచ్చిన నటి. కేరళలో ఎక్కడో మారుమూల గ్రామం నుంచి నటనపై ఆసక్తితో పలు అవమానాలు, అవరోధాలు ఎదుర్కొని కథానాయకిగా నిరూపించుకున్నారు. అయితే దక్షిణాదిలో అగ్ర కథానాయకిగా రాణిస్తానని బహుశ ఆమె కూడా ఊహించి ఉండరు. కోలీవుడ్‌లో అయ్యా చిత్రంతో కథానాయకిగా ఎంట్రీ ఇచ్చి తొలి చిత్రంతోనే సక్సెస్‌ను అందుకున్న నయనతార ఆ తరువాత రజనీకాంత్‌కు జంటగా చంద్రముఖి చిత్రంలో నటించి సంచలన విజయాన్ని అందుకున్నారు. అలా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం, హిందీ భాషల్లో నటిస్తూ పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలిగిపోతున్నారు. ఈమె మొదటి నుంచి సంచనాలకు చిరునామా అని చెప్పవచ్చు. మొదట్లో ప్రేమ, ఆ తరువాత పెళ్లి, ఆపై సరోగసి విధానం ద్వారా కవల పిల్లలకు తల్లి, నిర్మాత ఇలా ఒక్కో ఘట్టంలోనూ వివాదాలు, విమర్శలను తొక్కుకుంటూ తన స్థాయిని నిలబెట్టుకుంటున్న నయన్ ఇప్పటికీ స్టార్ హీరోలతో జత కడుతూ బిజీగా ఉన్నారు. ఈ భామ చిత్రానికి రూ.10 కోట్ల వరకూ పారితోషికం డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. తాజాగా 50 సెకన్ల నిడివి గల టాటా స్కై వాణిజ్య ప్రకటనలో నటించడానికి ఏకంగా రూ.5 కోట్లు పారితోషికం తీసుకున్నట్లు ప్రచారం సాయాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అంటే ఈమె ఒక సెకన్ పారితోషకం అక్షరాల రూ.10 లక్షలు అన్నమాట. అయితే, ఈ యాడ్ షూట్ రెండు రోజుల పాటు జరిగిందని సమాచారం. నయనతార సాధారణంగా యాడ్స్ చేయడం చాలా అరుదు. బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించినప్పుడు మాత్రమే యాడ్స్ చేస్తారు. ఇది చూసి ఇండస్ట్రీలో చాలా మంది షాక్ అయ్యారు. ఎందుకంటే చాలా మంది స్టార్ హీరోలు కూడా ఒక్క యాడ్‌కు అంత రెమ్యునరేషన్ తీసుకోరు. నయనతార మాత్రం లేడీ సూపర్ స్టార్ అనే టైటిల్‌కు తగ్గట్టే దూసుకుపోతున్నారు. ఇకపోతే కోలీవుడ్‌లో ఇటీవల నయన చిత్రాలేమీ విజయాలను సాధించలేదు. అయినప్పటికీ ఈమె క్రేజ్ ఏమాత్రం దగ్గలేదనడానికి ఇదో చిన్న ఉదాహరణ. కాగా తెలుగులో చిరంజీవికి జంటగా ఒక సినిమా చేస్తున్నారు. వచ్చే ఏడాది తెరపైకి రావడానికి ఆ చిత్రం సిద్ధం అవుతోంది.



## కెరీర్ పీక్ స్టేజీలో రష్మిక సాహసం?

హీరోయిన్లు సాధారణంగా కెరీర్ పీక్ స్టేజీలో ఉన్నప్పుడు సినిమాల విషయంలో సాహసాలు చేయడానికి ఇష్టపడరు. ఎందుకంటే ఏదైనా తేడా కొడితే మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉండొచ్చు. అయితే కొన్నిసార్లు మాత్రం అది వర్కౌట్ అవ్వొచ్చు. రేంజ్ ఎక్కడికో వెళ్లిపోవచ్చు. ఇప్పుడు పాన్ ఇండియా బ్యూటీ రష్మిక కూడా అలాంటి ఓ డేరింగ్ స్టెప్ తీసుకుందనే టాక్ వినిపిస్తోంది. ఈ మధ్య కాలంలో యానిమల్, పుష్ప 2, ఛావా.. ఇలా వరస సినిమాలతో హిట్స్ కొట్టిన రష్మిక, పాన్ ఇండియా మార్కెట్‌లో వేలకోట్ల రూపాయలు వసూళ్లు సాధించిన చిత్రాల్లో భాగమైంది. కొన్నిరోజుల ముందు రిలీజైన 'కుబేర'తోనూ సక్సెస్ అందుకుంది. ప్రస్తుతం ఈమె చేతిలో మూడు నాలుగు సినిమాలున్నాయి. వీటితో పాటు ఇప్పుడు అల్లు అర్జున్‌అట్లీ మూవీలోనూ భాగమైనట్లు తెలుస్తోంది.

'పుష్ప 2' తర్వాత బన్నీ, తమిళ దర్శకుడు అట్లీతో పనిచేస్తున్నాడు. ఇదివరకే షూటింగ్ మొదలైపోయింది. దీపికా పదుకొణెని హీరోయిన్‌గానూ అనౌన్స్ చేశారు. మృణాల్, జాన్వీ కపూర్ కూడా ఉన్నారని తెలుస్తోంది. రష్మిక కూడా ఇందులో కీ రోల్ చేస్తుందని రూమర్ వచ్చినప్పుడు ఇంకెంత మంది హీరోయిన్లకు చోటుందా అని అనుకున్నారు. అయితే రష్మికది హీరోయిన్ రోల్ కాదని టాక్. బన్నీతో తలపడే నెగిటివ్ రోల్‌లో రష్మిక కనిపించనుందని అంటున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం వేరే లెవల్ ఉండొచ్చు. గతంలో కెరీర్ పీక్ స్టేజీలో ఉండగానే రమ్యకృష్ణ, మీనా లాంటి హీరోయిన్లు నెగిటివ్ టచ్ ఉన్న పాత్రల్లో నటించి మెప్పించారు. మరి రష్మిక కూడా అలాంటి డెసిషన్ తీసుకుందా లేదా అనేది కొన్నిరోజుల్లో తేలుతుంది.

## తమిళ దర్శకుడితో చైతూ..

అక్కినేని హీరో నాగచైతన్య ప్రస్తుతం 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ తీస్తున్న ఓ సినిమాలో నటిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ ప్రారంభమైంది. మరోవైపు నెక్స్ట్ ఏం మూవీ చేస్తాడా అని ఇప్పటినుంచే కొన్నిపేర్లు వినిపిస్తున్నాయి. వాటిలో తమిళ దర్శకుడు మిత్రన్ పేరు కూడా ఉంది. అయితే ఇప్పుడు వినిపిస్తున్న రూమర్లపై ఓ క్లారిటీ కూడా వచ్చేసింది. తమిళ దర్శకుడు పీఎస్ మిత్రన్-నాగచైతన్య కాంబినేషన్‌లో ఓ స్పై డ్రామా సినిమా తీసేందుకు సన్నాహాలు మొదలయ్యాయని కోలీవుడ్ నుంచి సమాచారం వచ్చింది. అయితే చైతూ సన్నిహితులు చెబుతున్న దాని ప్రకారం అలాంటివే లేవని తెలుస్తోంది. తమిళంలో 'ఇరంబుదురై' (తెలుగులో 'అభిమన్యుడు'), 'సర్దార్' లాంటి హిట్ సినిమాలను తీసిన దర్శకుడు పీఎస్ మిత్రన్. ఒకవేళ ఈయనతో చైతూ సినిమా చేస్తే బాగానే ఉంటుంది. మరి భవిష్యత్తులో కాంబో సెట్ అవుతుందేమో చూడాలి.

## పెద్దిలో చరణ్ కోచ్‌గా స్టార్ హీరో..




రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'.. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌తో చరణ్ మెప్పించాడు. తనదైన శైలిలో బ్యాట్ ఝులిపించి పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సంతకం ఎలా ఉండబోతుందో చూపించాడు. అయితే, తాజాగా మరో స్టార్ హీరో ఫస్ట్ లుక్ విడుదల చేశారు. కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా 'పెద్ది' సినిమాలో ఆయన లుక్ ఎలా ఉంటుందో మేకర్స్ రివీల్ చేశారు. ఇదే సమయంలో ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ తన పాత్ర పేరు 'గౌర్నాయుడు' అని రివీల్ చేశారు. పెద్ది సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో వేగంగా జరుగుతుంది. ఇప్పటికే 2 రోజులు షూట్ కూడా పూర్తి చేసినట్లు శివరాజ్‌కుమార్ గతంలో ఇలా చెప్పారు. 'ఆ రెండు రోజులు చాలా సరదాగా అనిపించింది. తొలిసారి తెలుగులో మాట్లాడా. డైరెక్టర్ చాలా గుడ్ పర్సన్. నా షాట్‌ను ఆయన అభినందించారు. రామ్ చరణ్ బిహేవియర్ వెరీ గుడ్. ఈ సినిమాలో తొలిసారిగా తెలుగులో డైలాగ్ చెప్పాను. పెద్దిలో నా రోల్ చాలా స్పెషల్. బుచ్చిబాబు స్క్రిప్ట్ చాలా నచ్చింది.' అని ఆయన అన్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్‌కు కోచ్‌గా శివరాజ్‌కుమార్ నటిస్తున్నట్లు సమాచారం. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మాత. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. శివరాజ్ కుమార్‌తో పాటు జగపతిబాబు, దివ్యేందు శర్మ వంటి స్టార్స్ ఇందులో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది ప్రేక్షకుల ముందుకు రానున్నాడు.



## పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ వచ్చేసింది

సూపర్‌స్టార్ రజినీకాంత్ లేటెస్ట్ మూవీ 'కూలీ'. ఇదివరకే చికిటు అనే పాట రిలీజ్ కాగా.. ఇప్పుడు మోనికా అంటూ సాగే రెండో సాంగ్ రిలీజ్ చేశారు. పూజా హెగ్డే చేసిన స్పెషల్ పాట ఇది. రెడ్ కలర్ డ్రస్సుల్లో గ్లామర్ చూపిస్తూ పూజ డ్యాన్స్ బాగానే చేసింది. కాకపోతే అనిరుధ్ గతంలో కంపోజ్ చేసిన సాంగ్స్‌లా ఇదేం ప్రత్యేకంగా అనిపించలేదు. కాకపోతే కలర్‌ఫుల్‌గానే ఉంది. ఈ పాటని వైజాగ్ పోర్ట్‌లో తీసినట్లు తెలుస్తోంది. పూజా హెగ్డేతో పాటు సౌబిన్ షాహిర్ డ్యాన్సులు వేస్తూ కనిపించాడు. ఇదే గీతంలో విలన్ పాత్ర చేస్తున్న నాగార్జున కూడా స్టెప్పులేశాడు. కాకపోతే ఆ విజువల్స్.. లిరికల్ వీడియోలో పెట్టలేదు. థియేటర్లలో అవి ఉంటాయని తెలుస్తోంది. ఆగస్టు 14న థియేటర్లలోకి రానున్న 'కూలీ'లో రజినీతో పాటు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, శ్రుతిహాసన్, ఆమిర్ ఖాన్.. ఇలా స్టార్స్ బోలెడంత మంది ఉన్నారు. హైప్ కూడా గట్టిగానే ఉంది.

## ఛి... ఛీ.. అంటూ పవన్ పై ప్రకాష్ రాజ్ ఫైర్.. లక్షల్లో ట్వీట్లు



'మన మాతృభాష అమ్మ అయితే హిందీ పెద్దమ్మ' అని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దీంతో ఒక్కసారిగా దక్షిణాది రాష్ట్రాలు మండిపడుతున్నాయి. ఒకప్పుడు హిందీ గో బ్యాక్ అనే నినాదాన్ని ఇచ్చిన పవన్ ఇప్పుడు 'ఏ మేరా జహా' అంటూ హిందీ రాగం ఎత్తుకున్నాడు. హిందీ అందరినీ ఏకం చేస్తుందంటూ పాఠాలు చెప్పాడు. ఆయన వ్యాఖ్యలు కేవలం పొలిటికల్ వర్గాల నుంచి మాత్రమే కాకుండా అందరి నుంచి తీవ్ర వ్యతిరేఖత వచ్చింది. సోషల్ మీడియా హ్యాండిల్స్ నుంచి పీకేను తప్పుబడుతూ కామెంట్లు వస్తున్నాయి. పవన్ వ్యాఖ్యలను సమర్థించడానికి జనసేన సోషల్ మీడియా వింగ్ కూడా కిందా మీదా అవుతోంది. #POLITICALJOKERPK అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతుంది. కేవలం కొన్ని గంటల్లోనే పవన్‌కు కౌంటర్‌గా పది లక్షలకు పైగా ట్వీట్లు పడ్డాయి. తాజాగా ప్రముఖ సినీ నటులు ప్రకాశ్‌రాజ్ కూడా స్పందించారు. గచ్చిబౌలి స్టేడియంలో 'రాజభాష విభాగం స్వర్ణోత్సవ సమ్మేళనం' కార్యక్రమంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ మండిపడ్డారు. తన ఎక్స్ పేజీలో పవన్ చేసిన కామెంట్స్‌ను చేర్చి 'ఈ range కి అమ్ముకోవడమా ....ఛి...ఛీ... #justasking' అంటూ ఆయన ఫైర్ అయ్యారు. దీంతో ప్రకాశ్‌రాజ్‌కు కూడా చాలామంది సపోర్ట్‌గా ఆయన చేసిన పోస్ట్‌ను షేర్ చేస్తున్నారు. ఇదే సమయంలో హిందీ బాషపై గతంలో పవన్ వేసిన ట్వీట్‌లు, మాట్లాడిన మాటలను వైరల్ చేస్తున్నారు. అప్పుడేమో హిందీ గో బ్యాక్ అని పిలుపునిచ్చిన పవన్ ఇప్పుడు కేవలం కేంద్రంలోని బీజేపీ అజెండాను మోస్తున్నట్లు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.హిందీ మింగేసిన భాషలు ఎన్నో తెలుసా..?

### హిందీ మింగేసిన భాషలు ఎన్నో తెలుసా..?

1955లో వచ్చిన భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రతిపాదన ప్రకారం మధ్యప్రదేశ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల అధికార భాషగా హిందీని పేర్కొంది. ఒక భాషకుఅంత విస్తారమైన ప్రాంతాన్ని కేటాయించడం ప్రమా దకరం అని ఆందోళన వ్యక్తం చేసిన వారిలో బీఆర్ అంబేడ్కర్ కూడా ఉన్నారు. ఎందుకయినా మంచిది ఉత్తరప్రదేశ్‌ను నాలుగు భాగాలు చేయాలని ఆయన అప్పుడే సూచించారు. ఇప్పుడు అంబేడ్కర్ భయపడి నట్టే ఇప్పుడు జరుగుతోంది. గడిచిన 70 సంవత్సరాల్లో భోజ్ పురి, మైథిలి, గఢ్వాలి, అవధి, బ్రజ్‌లతో సహా దాదాపు 29 స్థానిక భాషల్ని హిందీ మింగేసింది. అది అక్కడితో ఆగలేదు. ఇప్పుడు ఏకంగా ఇండియాను మింగడానికి సిద్ధం అయింది. అందుకే హిందీ భాషను మాపై రుద్దకండి అంటూ విశ్లేషకులు కోరుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com